తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now
ములుగు | సంపుటి : 02 | సంచిక : 284 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 26 జనవరి 2024 | పేజీలు : 08 | వెల ’ 5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




# దేశీయ ఉత్పత్తులను ప్రోత్సాహించాలి

మేకిన్ ఇండియాను సార్థకం చేయాలి

స్థానిక వ్యాపారుల వెన్నుతట్టాలి

నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీసుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి.



2 లో..

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి నియామకం

ఈ మేరకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్ తమిళిసై సౌందర రాజన్



2 లో..

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మరో ఇద్దరు నియామకం

కోదండరామ్, అమరుల్లా ఖాన్‌ను ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన ప్రభుత్వం



2 లో..

## అయోధ్యకు రాముడొచ్చాడు త్వరలో మథురలో శ్రీకృష్ణుడు వస్తాడు

సంచలన వాఖ్యలు చేసిన బీజేపీ నేత, ఎంపీ అర్వింద్



2 లో..

# రైతు భరోసాపై అబద్ధాలకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

## దావోస్ బోగస్ అనే విషయంపై మాట్లాడాలని కేటీఆర్ డిమాండ్

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): రైతు భరోసా ప్రారంభించామని పచ్చి అబద్ధాలు చెప్పినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు మాజీ మంత్రి, బీఆర్ నాయకుడు కేటీఆర్. ముఖ్యమంత్రి దావోస్ వెళ్లి ప్రపంచ వేదిక పైన పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. అసలు ప్రారంభమే కానీ రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు కేటీఆర్. అంతర్జాతీయ వేదికల పైన రేవంత్ రైతు భరోసా పేరుతో అబద్ధాలు చెపుతుంటే... ఇక్కడ రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని మంత్రులు అంటున్నారని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ వేదికల పైన అబద్ధం చెప్పినట్టు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు కేటీఆర్. ఉన్న రైతుబంధు ఇవ్వని రేవంత్ రెడ్డి లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది కేవలం ఢిల్లీ పర్యటనలు చేయడం మాత్రమేనని విమర్శించారు కేటీఆర్. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుందని ముందే చెప్పినం

మిగతా 2 లో






# కేటీఆర్‌వి విధ్వంస రాజకీయాలు

## మండిపడ్డ మంత్రి సీతక్క

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విధ్వంసం రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కేటీఆర్ అధికారం లేకుండా ఉండలేకపోతున్నారని, ఆయనకు మైండ్ పనిచేయడం లేదన్నారు. 2024 జనవరి 25వ తేదీ ఉదయం వేములవాడ రాజన్నను మంత్రి సీతక్క దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో

మిగతా 2 లో




# ఫిబ్రవరి చివరి వరకు కొనసాగనున్న కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు

## మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు ఆహ్వానం

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో చాలా మంది కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే చాలా మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం ప్రజాపాలన దరఖాస్తుల సందర్భంలో కూడా రేషన్ కార్డులకు దరఖాస్తులు సమర్పించారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం మీ సేవా పోర్టల్ ద్వారా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం

మిగతా 2 లో




# మూడేళ్ళ తర్వాత గణతంత్ర వేడుకల్లో మళ్ళీ తెలంగాణ శకటం

జయ జయహే తెలంగాణ అని శకటానికి నామకరణం

2 లో..

# రణరంగంగా మారిన రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ

100 ఎకరాల ల్యాండ్‌ను హైకోర్టు భవనానికి కేటాయించడాన్ని వ్యతిరేకించిన విద్యార్థులు



# దేశీయ ఉత్పత్తులను ప్రోత్సాహించాలి

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యవతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీసుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి. మేకిన్ ఇండియాను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి. కరోనా కష్టాలను మననం చేసుకుని స్వయం ఉపాధి పెంచగలిగితే అంతకు మించిన ఆనందం ఉండదు. యువతకు ఉపాధి కల్పించే రాంగాలకు ఇతోధికంగా అంటే..వడ్డీ రహిత రుణాలు ఇవ్వగలగాలి. జెండా ఎగుర వేయడమే గాకుండా ప్రజల కోసం పరితపించేలా పాలన సాగిస్తామని ప్రతిన చేయాల్సిన సమయమిది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి.




అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొడిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది.

## కేటీఆర్వి విధ్వంస రాజకీయాలు

### మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. కేటీఆర్ బుద్ధిగా ప్రతిపక్ష హొదాలో పనిచేయాలని లేకపోతే వారిని ఎప్పటికీ ప్రజలు తిరస్కరిస్తూనే ఉంటారని సీతక్క సూచించారు. ౦ సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలు అన్ని గమనిస్తారని చెప్పారు. సర్పంచుల బిల్లులు పెండింగ్ లో పెట్టింది ఎవరు గత ప్రభుత్వం కాదా అని సీతక్క ప్రశ్నించారు. తాము సక్రమంగా పని చేస్తేనే ప్రజలు తమకు మరోసారి అధికారం ఇస్తారని చేయకపోతే అవకాశం ఇవ్వరన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ఆహంకారమే కారణమని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిచిన ఇప్పటివరకు ప్రమాణ స్వీకరం చేయడం లేదన్నారు. ప్రజలు తమ వైపే ఉన్నారని చెప్పిన సీతక్క మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. కేటీఆర్ కు నీచపు కుళ్ళు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. వేములవాడ రాజన్న తమ ఇలా వేల్పు అని చెప్పారు సీతక్క కుటుంబ సమేతంగా వచ్చి దర్శనం చేసుకుంటామన్నారు. సమ్మక్కను దర్శించుకునే ముందు రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీ అని చెప్పారు. బీఅర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజన్న ఆలయం అభివృద్ధి వివక్షకు గురైందని ఆరోపించారు. తమ ప్రభుత్వంలో ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని సీతక్క హామీ ఇచ్చారు.

## రైతు భరోసాపై అబద్ధాలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### మొదటి పేజీ తరువాయి


ప్రస్తుతం అదే జరుగుతుందన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూనే ముఖ్యమంత్రికి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకు కడుతున్నారన్నారు. ఉన్న క్యాంపు కార్యాలయాన్ని పక్కనపెట్టి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలన్నారు. కేవలం భేషజాల వల్లనే రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ వాడలేదన్నారు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా కొత్తవి కట్టుకుంటాపోతే ఎట్లా అని ప్రశ్నించారు కేటీఆర్. అవసరం లేని భవనాలు కట్టడానికి రేవంత్ రెడ్డికి డబ్బులు వస్తున్నాయి కానీ రైతుబంధుకు నిధులు వేయడానికి రావట్లేదని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు ప్రభుత్వ సలహాదారులు వద్దు అంటూ గతంలో కోర్టులో కేసు వేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రాజకీయ నిరుద్యోగులను సలహాదారులుగా నియమించుకుంటున్నారన్నారు. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన పైన ఉపముఖ్యమంత్రి భట్టి మాటల దాడి చేశారన్నారు. తాజాగా బట్టి ఒక సమావేశంలో ఇదే తీరుగా మాట్లాడారన్నారు. అంతర్జాతీయ సంస్థలు, మల్టి నేషనల్ కంపెనీల వలన సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన భూతద్దం వెతికి చూసిన కనిపించవు అంటూ ఉపముఖ్యమంత్రి బట్టి ఒకవైపు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం ఆదే అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాల కుదర్చుకుంటున్నారని కేటీఆర్ రేవంత్ రెడ్డిని విమర్శించారు. పది సంవత్సరాలపాటు అదానిని రాష్ట్రానికి వస్తామన్న రానివ్వలేదు. ఆదాని పెట్టుబడులు మోడీకే లాభం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఒప్పందం ఎలా చేసుకున్నారో చెప్పాలని నిలదీశారు కేటీఆర్. ఓ వైపు రాహుల్ గాంధీ, అదానీనీ తిడుతుంటే ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం ఆయనతో ఒప్పందం చేసుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక ముఖ్యమంత్రిని ఐదు సంవత్సరాల కంటే కొనసాగించిన చరిత్ర లేదన్నారు. నేనే నెంబర్ 2 అంటాడు ఉప ముఖ్యమంత్రి భార్య మాత్రం మిగతా లీడర్లని పారాషూట్ లీడర్లు అంటున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇంకొకయిన నా మాటనే చెల్లుతుంది అంటారు. ఇలా అనేక వైరుధ్యాల మధ్యన ఈ ప్రభుత్వం కొనసాగుతుందని విమర్శించారు బీఆర్ఎస్ నేత కేటీఆర్. కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఎన్ని రకాల దృష్టి మరలచే ప్రయత్నాలు చేసినా 420 హామీల అమలు చేసేలా వెంటాడుతామన్నారు. గతంలో నేను దావోస్ పోయినప్పుడు స్విస్ బ్యాంకులో డబ్బులు దాచుకున్నామంటూ విమర్శలు చేశారన్నారు. మరి గతంలో మాట్లాడిన ఉత్తంకుమార్ రెడ్డి లాంటోళ్లు దావోస్ బోగస్ అనే విషయం పైన ఇప్పుడు మాట్లాడాలని డిమాండ్ చేశారు కేటీఆర్.

## రణరంగంగా మారిన రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ




హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నగరంలోని రాజేంద్రనగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ రణరంగంగా మారింది. అగ్రికల్చర్ యూనివర్సిటీ ముట్టడికి ఏబీవీపీ యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. యూనివర్సిటీ 100 ఎకరాల ల్యాండ్‌ను హైకోర్టు నూతన భవనానికి కేటాయించడాన్ని విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జీవో 55ను రద్దు చేయాలని ఏబీవీపీ సైతం డిమాండ్ చేస్తోంది. ఈ క్రమంలో యూనివర్సిటీ వంద ఎకరాల ల్యాండ్‌ను పరిశీలించేందుకు వచ్చిన ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. యూనివర్సిటీ ముట్టడికి ఏబీవీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఏబీవీపీ కార్యకర్తల పట్ల పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. దీంతో వారు అడ్మిన్ బ్లాక్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. నిన్న ఏబీవీపీ కార్యదర్శి ఝాన్సిని జుట్టు పట్టి ఈడ్చిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ల్యాండ్‌ను హైకోర్టుకు ఇవ్వొద్దంటూ గత కొద్ది రోజులుగా విద్యార్థులు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. పరిశోధనకు ఉపయోగపడే మొక్కలు ఉన్నాయని కావున ఆ భూములను తీసుకోవద్దంటూ విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు.


## మూడేళ్ళ తర్వాత గణతంత్ర వేడుకల్లో మళ్ళీ తెలంగాణ శకటం




తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో ప్రతి ఏటా జనవరి 26న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన శకటాలు సమాయత్తమవుతున్నాయి. ఈ క్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం ఢిల్లీలోని రక్షణ శాఖ రంగ్ శాల మైదానానికి తుది మెరుగులు దిద్దుతున్నారు. ఆర్మీ, నేవీ, వైమానిక దళం, ప్రత్యేక పారా మిలిటరీ బలగాలు, బలగాలు మరియు రక్షణ విభాగానికి చెందిన ఇతర సాయుధ దళాలు ప్రతి సంవత్సరం ప్రదర్శనలో భాగమైన విషయం తెలిసిందే. అయితే ఈసారి గణతంత్ర వేడుకల్లో కూడా తెలంగాణ శకటమే కనిపించబోతోంది. 2020 తర్వాత తెలంగాణ శక్తం షోలో పాల్గొంటోంది. సుమారు మూడేళ్ల తర్వాత తెలంగాణకు ఈ అవకాశం దక్కడం గమనార్హం. ప్రతి సంవత్సరం ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల సందర్భంగా ఆయా రాష్ట్రాలకు సంబంధించిన థీమ్ తో వివిధ రాష్ట్రాల నుంచి శకటాలను ప్రదర్శిస్తారు. దాదాపు మూడేళ్ల తర్వాత గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో తెలంగాణ శకటం దర్శనమివ్వబోతోంది. దీని వెనుక తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది డిసెంబర్ 27న ప్రధాని మోదీతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశమై తెలంగాణ సంక్షోభంపై చర్చించినట్లు సమాచారం. 75వ గణతంత్ర దినోత్సవానికి ప్రజా స్వామ్య మట్టి పరమాళాలు-జన సనం ప్రజా స్వామ్య యోధులు అనే థీమ్ తో తెలంగాణ శకటం సిద్ధమవుతోంది. శకటానికి జయ జయహే తెలంగాణ అని నామకరణం చేశారు. ప్రజాకవి అందెశ్రీ రచించిన ఈ పాట తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామీణ ప్రాంతాలు, పట్నంలలో ప్రాచుర్యం పొందింది. తెలంగాణ ప్రజలు మంచి ఉత్సాహంతో ఉన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన గోండు వీరుడు కొమురం భీమ్, బ్రిటీష్ సైన్యాన్ని ఎదిరించిన రాంజీ గోండు, వీర వనిత చాకలి ఈతమ్మ విగ్రహాలను శకటంలో ప్రదర్శించనున్నారు. మలిదశ ఉద్యమ త్యాగాలను స్మరించుకునేలా తెలంగాణ ప్రభుత్వం రూపుదిద్దుకుంటోంది. మరి దాదాపు మూడేళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో తెలంగాణా శక్తి పాల్గొనడంపై మీ అభిప్రాయాలను వ్యాఖ్యల రూపంలో పంచుకోండి.

## తెలంగాణలో ఖరారైన ఉమ్మడి ప్రవేశ పరీక్షలు తేదీలు

### తెలంగాణ EMCETను EAPCETగా మార్చిన ప్రభుత్వం


Telangana State Council Of Higher Education
(A Statutory Body of the Government of Telangana)

25th January 2024

PRESS NOTE

Schedule of Computer Based Tests (CBTs)

| Sl. No. | TSCETs-2024 | Test Conducted by the University | Date(s) of Test |
|---|---|---|---|
| 1 | TS ECET-2024 (Lateral Entry for Diploma Holders in Engg. Etc. and B.Sc. Holders) | Osmania University | 06.05.2024 (Monday) |
| 2 | TS EAPCET-2024 Engineering (Engineering) Agricultural&Pharmacy(A&P) | JNTUH | 09.05.2024 to 11.05.2024 (Thursday to Saturday) 12.05.2024 & 13.05.2024 (Sunday and Monday) |
| 3 | TS EdCET-2024 (for B.Ed. course) | Mahatma Gandhi University | 23.05.2024 (Thursday) |
| 4 | TS LAWCET-2024 (for 3-YDC&5-YDC LLB Courses) | Osmania University | 03.06.2024 (Monday) |
| 5 | TS PGLCET-2024 (for LLM Courses) | | |
| 6 | TS ICET-2024 (for MBA and MCA Courses) | Kakatiya University | 04.06.2024 & 05.06.2024 (Tuesday & Wednesday) |
| 7 | TS PGECET-2024 (for M.Tech. & M.Pharm courses) | JNTUH | 06.06.2024 to 08.06.2024 (Thursday to Saturday) |
| 8 | TS PECET-2024 (for B.P.Ed. and U.G.D.P.Ed. courses) | Satavahana University | 10.06.2024 to 13.06.2024 (Monday to Thursday) (Physical efficiency test) |

Nomenclature of TS EAMCET is changed as TS EAPCET (Telangana State Engineering Agriculture Pharmacy Common Entrance Test) from the academic year 2024-25.

(DR. N. SRINIVASA RAO)
SECRETARY, TSCHE

హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఉమ్మడి ప్రవేశ పరీక్షలు తేదీలు ఖరారయ్యాయి. మే 6న తెలంగాణ ఈసెట్, మే 9 నుంచి 13 వరకు ఎంసెట్ ( ఈఏపీసెట్ ) పరీక్ష, మే 23న ఎడ్‌సెట్, జూన్ 3న లాసెట్, జూన్ 4, 5న ఐసెట్, జూన్ 6 నుంచి 8 వరకు పీజీ ఈసెట్, జూన్ 10 నుంచి 13 వరకు పీఈ సెట్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ ఎంసెట్‌ను %జూ్రాజజు%గా మార్చడం జరిగింది.

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ ఎం.మహేందర్ రెడ్డి నియామకం

హైదరాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు కొత్త ఛైర్మన్ వచ్చారు. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోద ముద్ర వేశారు. మహేందర్ రెడ్డితో పాటు టీఎస్పీఎస్సీ సభ్యులుగా ఐఏఎస్ అనిత రాజేంద్ర, పాల్వాయి రజిని కుమారి, అమీర్ ఉల్లా ఖాన్, యాదయ్య, వై. రామ్మోహన్ రావులు బాధ్యతలు చేపట్టనున్నారు. అంతకు ముందు ఈ పదవిలో జనార్దన్ రెడ్డి ఉన్న విషయం తెలిసిందే. అయితే పలు కారణాలతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు పలువురు సభ్యులు కూడా రాజీనామా చేశారు. మరోవైపు టీఎస్పీఎస్సీలో సభ్యుల నియామకాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం అర్హత గల వారి నుంచి దరఖాస్తులు స్వీకరించింది. వీటిని పరిశీలించిన సర్కార్ మహేందర్ రెడ్డి పేరును ఖరారు చేసింది. సభ్యుల నియామకం కూడా పూర్తి కావడంతో త్వరలోనే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చే అవాకాశముందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మరో ఇద్దరు నియామకం

తెలంగాణ బ్యూరో, జనవరి 25 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో ఇద్దరు ఎమ్మెల్సీలను నియమించింది. ప్రొఫెసర్ కోదండరామ్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసింది. కోదండరామ్‌తో పాటు అమరుల్లా ఖాన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ చేసింది. వీరిద్దర్ని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమిస్తూ రాజ్ భవన్ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర తెలపడంతో ప్రొఫెసర్ కోదండరామ్‌కు కీలక పదవి దక్కింది. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అనేక వర్గాలను, సంఘాలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన కృషి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్‌కు కీలక పదవి వస్తుందన్న వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఖరారైంది. ఇక తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని నియమించింది తెలంగాణ ప్రభుత్వం. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డి నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆమోద ముద్ర వేశారు. కమిషన్ సభ్యులుగా మాజీ ఐపీఎస్ అధికారిణి అనితా రాజేంద్రం, పాల్వాయి రజనీ కుమార్, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, వై రామ్మోహన్ రావులను నియమించారు.

## అయోధ్యకు రాముడొచ్చాడు త్వరలో మథురలో శ్రీకృష్ణుడు వస్తాడు

### సంచలన వాఖ్యలు చేసిన బీజేపీ నేత, ఎంపీ అర్వింద్

నిజామాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): నిజామాబాద్ బీజేపీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు దినేష్. ఈ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ హిందూ మతానికి చేసిన పాపాల వల్లే కాంగ్రెస్ పార్టీకి అయోధ్య రామయ్యను చూసే భాగ్యం దక్కలేదని ఆయన వ్యాఖ్యానించారు. అయోధ్యకు రాముడొచ్చాడు త్వరలో మథురలో శ్రీకృష్ణుడు మందిరంలోకి వస్తారని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా గెలుస్తామని ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో గాంధీ నోటు అవసరం లేదు, మోడీ పేరుతో గెలుస్తామని ఆయన అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తక్కువ మెజార్టీతో అధికారంలోకి వచ్చింది, ఇప్పటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కోతలు మొదలయ్యాయంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అర్థమని, కరెంట్ కోతలు కాంగ్రెస్ పేటెంట్ అని ఆయన సెటైర్ వేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కోసం ఉంచిన 7వేల కోట్లు నిధులను ఇద్దరు మంత్రులకు కాంట్రాక్టు బిల్లులకు మళ్లించారని, రైతులకు ఇన్ స్టాల్ మెంట్లలో రైతు బంధు ఇస్తున్నారని ఆయన మండిపడ్డారు. రుణ మాఫీ ఎప్పుడు చేస్తారో దేవుడికే తెలియాలని ఆయన ధ్వజమెత్తారు. పసుపు ధర క్వింటాల్‌కు 20వేలు ధర ఇప్పించే బాధ్యత నాదే, నిజామాబాద్ లో 200వందల కోట్లతో పసుపు పరిశోధన కేంద్రం పెట్టితీరుతామన్నారు అర్వింద్. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటును ఎవరూ ఆపలేరని ఆయన అన్నారు.

## ఫిబ్రవరి చివరి వరకు కొనసాగనున్న కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు

### మొదటి పేజీ తరువాయి

దరఖాస్తులను స్వీకరిస్తోంది. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి చివరిలోపు సమర్పించవచ్చు. ఇదిలా ఉండగా తెలంగాణలో బోగస్ రేషన్ కార్డుల నిర్మూలనకు గత కొన్ని నెలలుగా కసరత్తు కొనసాగుతోంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు ఇ-కెవైసీ పూర్తి చేయడానికి గడువును పొడిగించింది. తెలంగాణలో రేషన్ కార్డు ఇ-కేవైసి గడువును జనవరి 31, 2024 వరకు పొడిగిస్తూ పౌరసరఫరాల కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇంకా రేషన్ కార్డు ఇకేవైసీ చేసుకోకుంటే.. వెంటనే రేషన్ డీలర్ల వద్దకు వెళ్లి ఇ కేవైసీ చేసుకోవచ్చు. దగ్గరలోని రేషన్ డీలర్ వద్దకు వెళ్లి ఆధార్, నంబర్ పాటు రేషన్ కార్డు నంబర్ నమోదు చేసి వేలిముద్రలు సమర్పిస్తే మీ రేషన్ కార్డు కేవైసీ పూర్తవుతుంది.బోగస్ రేషన్ కార్డులను ఏరివేయడమే లక్ష్యంగా రేషన్ కార్డు కేవైసీ ప్రారంభించారు. రేషన్ కార్డుల్లో పేరు ఉంటే చాలు వారి పేరుపై రేషన్ తీసుకుంటున్నారు. చనిపోయినా కూడా వారి పేరు తొలగించకుండా రేషన్ తీసుకుంటున్నారు. ఈ కేవైసీ చేయడం ద్వారా చాలా మంది పేర్లను తొలగించే అవకాశం ఉంది. అందుకే రేషన్ కార్డు ఇ కేవైసీ కార్యక్రమం చేపట్టారు. తెలంగాణలో డిసెంబర్ 30 నాటికి 70.80 శాతం ఈకేవైసీ పూర్తి అయినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# జనవరి 26 జాతీయ పండగేనా!

26 జనవరి అనగానే పిల్లల్లో ఒక ఆనందం. చక్కని స్కూలు డ్రెస్‌లు వేసుకొని ఉదయం 5 గం?లకే తయారై స్కూలుకు పరిగెత్తాలని ఉత్సాహం. స్కూలు నుండి రెండు వరుసలుగా బారులు తీరి జెండాలు చేతబట్టి ఊరేగింపుగా బయలుదేరడం, 'భారత మాతాకి జై', 'భారత రాజ్యాంగానికి జై' అంటూ నినాదాలతో ఉత్సాహంగా సాగిపోతుంటారు. అందరికీ ఇది చిన్ననాటి ఉత్సాహవంతమైన జ్ఞాపకం. 26 జనవరి ప్రాధాన్యత ఏమిటో అప్పుడు అర్థం కాలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన పరిపాలన, మన న్యాయ వ్యవస్థ, మన రాజకీయ ప్రతినిధులు, చట్టసభలు ఎలా ఉండాలో పౌరుల హక్కులు, బాధ్యతలు ఏమిటో అని నిర్ణయించుకొని అమలులోకి తెచ్చుకున్న రోజు జనవరి 26, 1950. స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం, అందరికీ ఒకే ఓటు, కుల వివక్ష, మత వివక్ష, ప్రాంతీయ వివక్ష, జాతుల వివక్ష మొదలైనవాటన్నిటినీ తొలగించుకొని నూతన సమాజంగా రూపుదిద్దుకోవడానికి రాజ్యాంగబద్ధంగా కృషి చేయాలని నిర్ణయించుకున్న రోజు. అలా ఇవాళ అందరం సమస్త హక్కులు కోరడానికి, కుల వివక్ష, వర్గ వివక్ష, వర్ణ వివక్ష, మత వివక్షలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి భారత రాజ్యాంగమే పునాది. ఇలా 26 జనవరి 1950 నుండి భారత రాజ్యాంగం ఛత్రఛాయలో భారత ప్రజలు జీవిస్తున్నారు. అందువల్ల పౌరులందరూ రాజ్యాంగాన్ని తెలుసుకోవాలి, అర్థం చేసుకోవాలి. తమ హక్కులేమిటో, కర్తవ్యాలేమిటో తెలుసుకోవడం అవసరం. భారత రాజ్యాంగంలో మొత్తం 395 ఆర్టికల్స్ ఉన్నాయి. ఇందులో ప్రతి ఒక్కరికీ అవసరమైనవి సంక్షిప్తంగా పేర్కొన్నాను. ప్రభుత్వాలు ఎలా ఏర్పడుతున్నాయి? ఎలా పని చేస్తున్నాయి? ఓటు హక్కు ద్వారానే ఈ మొత్తం పరిపాలన వ్యవస్థ ఎలా నిర్దేశించబడుతున్నదో రాజ్యాం గం చదివితే తెలుస్తుంది. ప్రజా ప్రతినిధులను రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, లోక్‌సభ, శాసనసభ సభ్యులను, సర్పంచ్ దాకా మొదలైన అందరినీ కనిపెంచుతున్న తల్లిదండ్రులు పౌరులే అనే విషయం అర్థం చేసుకోవాలి. రాజ్యాంగాన్ని మనం కరదీపికగా ఈ సమాజాన్ని సామాజిక సంస్కరణ, ఆధునిక అభివృద్ధిని, అందులో సమానమైన వాటాను సాధించుకోవడం అవసరం. అడగనిదే అమ్మైనా పెట్టదు. అంగట్లో ఉన్నంత మాత్రాన అన్ని మన నోట్లోకిరావు. రాజ్యాంగంలో ఉన్నంత మాత్రాన మనకు అందుబాటులోకి రావు. మనం వాటి కోసం డిమాండు చేసి, ఉద్యమించి సాధించుకున్నప్పుడే మన అందుబాటులోకి వస్తాయి. ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడంలోనే మన వివేచన, దక్షత, సామర్థ్యం దాగి ఉంది. మనం ఎలాంటి వారిని ఎన్నుకుంటే అలాంటి పరిపాలనే ఉంటుంది. ఎన్నికల ప్రణాళికలో ఎన్నో చెప్తారు. వాటిని ఆచరించకపోవచ్చు. అందువల్ల వాటి కోసం ఉద్యమించడం అవసరం. అందుకు రాజ్యాంగంలోని హక్కులేమిటో తెలుసుకోవడం అవసరం. ప్రతి ఒక్కరికీ అవసరమైన మేరకు ఈ చిన్న పుస్తకంలో పొందుపరిచాను. బిసి కమిషన్ ఛైర్మన్‌గా రాసిన 'బిసి నోట్‌బుక్' నుండి ముఖ్యమైన అంశాలను సంక్షిప్తీకరించి పొందుపరచడం జరిగింది. 26 జనవరి 1950కి ముందు మనుషులందరూ సమానం కాదు భారత రాజ్యాంగం విశిష్టతను ఒబిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు సరిగ్గా గుర్తించడం లేదు. భారత రాజ్యాంగం మనుషులందరినీ సమానం చేసింది. 'వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్' (ప్రతి మనిషికి ఒకే విలువ, ఒకే ఓటు) అని స్థిరపర్చింది. 26 జనవరి 1950 నుంచి భారత రాజ్యాంగం ద్వారా ఇది తాత్విక భూమికగా నిలిచింది. దాంతో రాజ్యాంగబద్ధంగా మనుషులందరూ సమానమయ్యారు. అంతకు ముందు మనుషులందరూ సమానులు కారు. విభిన్న కులాలుగా, వర్ణాలుగా, వర్గాలుగా, తెగలుగా, జాతులుగా అనేక అసమానతలకు, వివక్షలకు, వెలివేత లకు, పీడనలకు, అణచివేతలకు గురయ్యే తత్వశాస్త్రాలు, పురాణ ఇతిహాసాలు, మనుస్మృతి, బ్రాహ్మణీయ శాస్త్రాలు, రామాయణం, మహాభారతాలు మొదలైనవి వర్ణ, కుల వ్యవస్థల అసమానతలకు పునాదిగా నిలిచాయి. వాటన్నిటినీ పూర్వపక్షం చేస్తూ ఆధునిక సమాజ నిర్మాణం కోసం భారత రాజ్యాంగం ప్రపంచంలో ఒక గొప్ప రాజ్యాంగంగా ముందుకు వచ్చిన రోజు 26 జనవరి 1950. పరస్పరం అంగీకారంతో సాధించిన విజయాలే భారత రాజ్యాంగం. అందులో వాయిస్ గ్రూపుగా ఉన్నవారు, అందులో లేనివారిని కూడా పట్టించుకున్నారు. మహిళలు, బాలలు లేకపోయినప్పటికీ వారి గురించి పట్టించుకున్నారు. ఒబిసిలు బలమైన వాయిస్ ఇవ్వగలిగినవారు ఎవరూ లేకపోయినప్పటికీ అనేక ఆర్టికల్స్‌ను చేర్చి రక్షణను కల్పించారు. తర్వాత తీసుకోవాల్సిన చర్చల కోసం అవకాశమిచ్చారు. చర్చల కోసం, చట్టాల కోసం అవకాశాలిచ్చారు. అందరినీ ఒప్పించిన రాజ్యాంగం అన్నింటికన్నా గొప్పది. ఆచరణలో ఉన్నది. ప్రపంచంలోని మహోన్నత తాత్వికత 'వన్ మ్యాన్ వన్ వాల్యూ, వన్ ఓట్' (ప్రతి మనిషికీ ఒకే విలువ. ఒకే ఓటు) అనేది ఎంత గొప్ప తాత్వికతో నేను అనేక తాత్విక గ్రంథాల్లో, రచనల్లో, ప్రసంగాల్లో వివరించాను. దీన్ని బలంగా జీవితమంతా సమస్త రంగాల్లోకి విస్తరింపజేసిన దార్శనికుడు డా. బి.ఆర్. అంబేద్కర్. వేల యేళ్ళుగా ఎందరో తత్వవేత్తలు ఎన్నో సిద్ధాంతాలు చేశారు. వాటన్నిటి కన్నా అత్యంత వాస్తవికమైన అత్యున్నత తాత్వికత. అది రాజ్యాంగబద్ధమైంది. అన్నిటికీ భూమికగా నిలిచింది. దీని ప్రాధాన్యతను బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు, మహిళలు గుర్తించాలి. ఇతర దేశాల్లో అనేక ఉద్యమాల తర్వాత సార్వత్రిక వయోజన ఓటుహక్కు కల్పించబడింది. మహిళలకు ఎంతో ఆలస్యంగా ఓటుహక్కు కల్పించారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం. సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పు. సమస్త అసమానతలు, వివక్షలు, దోపిడీల నిర్మూలన. స్టేట్ సోషలిజం, భూమిని, పరిశ్రమలను, బ్యాంకులను, ఇన్సూరెన్స్ కంపెనీలను జాతీయం చేయడం, ప్రభుత్వ ఉద్యోగ, విద్యారంగాలలో వెనుకబడిన సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు, విద్య ప్రాముఖ్యత, మానవీయ విలువలు, ప్రపంచ స్థాయిలో భారత దేశం పునర్నిర్మాణం, రాజ్యాంగ నిర్మాణ పరంగా డా. బి.ఆర్. అంబేద్కర్ రుణం భారత జాతి తీర్చుకోలేనిదని ప్రథమ రాష్ట్రపతి డా. బాబూ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ హిందూ సమాజంలోని కుల, మత, ఆర్థిక దోపిడీ శక్తుల పాలిట విప్లవానికి ప్రతీక అని భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య చట్టం, 1947 'లార్డ్ మౌంట్ బాటన్ ప్రణాళిక' భారత దేశ విభజనకు ఆధారం అని చెప్పవచ్చు.

# పత్రికలు సమాజానికి ఎంతో అవసరం

**– ప్రజల గొంతుకగా కలంనిఘా పత్రిక**

**– క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

పెబ్బేరు, జనవరి 25(తీన్మార్ న్యూస్): పత్రికలు సమాజానికి ఎంతో అవసరమని కలం నిఘా దిన పత్రిక అనునిత్యం ప్రజల సమస్యలపై ప్రభుత్వాలకు అనుదినం జనం స్వరం వినిపించే పత్రికగా పేరొందిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. కలం నిఘా 2024 దిన పత్రిక క్యాలెండర్ ను గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పత్రికలు ప్రజాపక్షం వహించాలని కోరారు. స్వాతంత్రోద్యమ కాలం నుంచి ఎందరో మహనీయులు పత్రికల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేశారని మహాత్మా గాంధీ మొదలుకొని ఎందరో మహానుభావులు పత్రికల ద్వారా ప్రజాకోటిని జాగృతం చేశారని గుర్తు చేశారు. సంస్కృతి సాంప్రదాయాలు, భాషకు పెద్దపీట వేయాలన్నారు. వ్యవసాయం, మాతృభాష, మహిళా సాధికారత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, యువత, నైపుణ్యాభివృద్ధి లాంటి అంశాల మీద ప్రధానంగా పత్రికలు దృష్టి సారించాలని కోరారు. నిజాన్ని నిర్భయంగా చెబుతూ సుదీర్ఘ కాలంగా వెలువడుతున్న కలం నిఘా దినపత్రిక అని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా అతి కొద్ది కాలంలోనే ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. వనపర్తి జిల్లాలో ఎవరికి కొమ్ము కాయకుండా నిజాన్ని నిర్భయంగా కాస్తు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచిన ఏకైక దినపత్రిక కలం నిఘా అని తెలిపారు. ప్రజల సమస్యలను తమదైన శైలిలో ప్రచురితం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలను పరిశీలించడంలో కలం నిఘా ప్రధాన పాత్రను పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నాజా అధ్యక్షులు మందడి చిరంజీవి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, రిపోర్టర్లు కేతేపల్లి రాజు, ఎద్దుల శివరాజు, పెద్దింటి ఈశ్వర్, శివ, ఉమా శంకర్, దేవరశెట్టి కిరణ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి దారపోగు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెరికె లక్ష్మన్న, వార్డు మెంబర్ రాంపోగు ఆంజనేయులు, మిద్దె బాలస్వామి, తదితరులు ఉన్నారు.



# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




పెబ్బేరు, జనవరి 25(తీన్మార్ న్యూస్): ఓటు వజ్రాయుధం అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు అవసరమని మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ అన్నారు. స్థానిక పెబ్బేరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ తాము ఓటు హక్కు కలిగి వుంటామని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని గురువారం ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ మాట్లాడుతూ అర్హులైన వారు ఏటా తమ ఓటు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం విస్తృత వెసులుబాటు కల్పించిందన్నారు. ఇంకా అర్హులైన వారు ఓటర్లుగా నమోదు చేయించుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. కమిషనర్ ఆదిశేషు మాట్లాడుతూ పాలకులను నిర్ణయించే శక్తి ఓటర్లకే ఉందని గుర్తు చేశారు. వైస్ చైర్మన్ కర్రేస్వామి మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు కలిగిన వారందరూ ఎన్నికల్లో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి, నాయకులు ఎద్దుల సాయినాథ్, పట్టణ యువకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

పెబ్బేరు, జనవరి 25(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం రక్తహీనత పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో రక్తహీనతను గుర్తించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేస్తున్నామని ఆర్ బిఎస్ కే వైద్యాధికారులు శ్వేత, సునీల్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 8,9,10,11,12వ తరగతిలోని మొత్తం 1850మంది విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు 45 రోజులు పూర్తి చేయాలని వైద్యాధికారులు తెలిపారు. ప్రతిరోజు 100 మంది విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు చేసి వారిలో రక్తం తక్కువ ఉన్నవారికి ఐరన్ బ్లూ టాబ్లెట్ విటమిన్ సి టాబ్లెట్ పంపిణీ చేస్తామని తెలిపారు. ముఖ్యంగా బాలికలు రక్తహీనత బారిన పడకుండా వ్యక్తిగతంగా పరిశుభ్రతతో పాటు ఆకుకూరలు మరియు కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాగ్రత్తలు వివరిస్తూ పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్వేత, సునీల్, పాఠశాల ప్రిన్సిపల్ రాయిస్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఫార్మా సిస్ట్ అనూరాధ, ఏఎన్ఎం వెంకటమ్మ, ప్రశాంతి, ఆశాకార్య కర్తలు గోవిందమ్మ, ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**– మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య**

దమ్మాయిగూడ, జనవరి 25(తీన్మార్ న్యూస్): ఎలాంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజమల్లయ్య అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా ఓటర్ల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత దేశ పౌరులందరూ ప్రజాస్వామ్య సాంప్రదయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని అందరితో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఓటరు చైతన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ. బి చిరంజీవులు, మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట వాసికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు

**– ఉత్తమ అవార్డు ఎంపిక పట్ల అభినందనలు**

రామన్నపేట, జనవరి 25(తీన్మార్ న్యూస్): రాష్ట్రస్థాయిలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శి క్రిస్టినా మరియు ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వి కర్మన్ మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ లు అవార్డును గురువారం హైదరాబాద్ లోని హోటల్ ప్లాజా బేగంపేట్ లో అందుకున్నారు. రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బాల్తు నాగయ్య చిన్న కుమారుడైన డాక్టర్ పల్వాన్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల సర్పంచ్ గోదాసు శిరీషా పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రేహాన్, మిత్ర బృందం ఎండి తఖియెద్దీన్, ఆమంచ యాదగిరి, గ్రామ పుర ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.



# ఉద్యమకారునికి దక్కిన గౌరవం



**– తెలంగాణ విద్య వతుల వేదిక రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస్**

పెబ్బేరు, జనవరి 25(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ కోదండరాంకు తగిన గౌరవం దక్కిందని తెలంగాణ జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర కోశాధికారి, రంగారెడ్డి జిల్లా టీజేఏసి అధ్యక్షుడు టీజీ శ్రీనివాస్ ప్రొఫెసర్ కోదండరామ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు ద్రోహం చేసిందని, అసలైన ఉద్యమకారుల ను అనగదొక్కి, తెలంగాణ ద్రోహులకు అందలమెక్కించిందని, తెలంగాణ సాధించిన తొమ్మిది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం శుభ పరినామమని శ్రీనివాస్ అన్నారు. ఈ పదవికి సిఫారసు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ



రాజాపేట, జనవరి 25(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో గౌటె ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం గౌటే పద్మ లక్ష్మణ్ ఇటీవల మరణించిన చెరుకు భీమరాజు కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌటేరాజు (వార్డ్ మెంబర్), కొడకండ్ల వెంకటేష్, మేడిశెట్టి సురేందర్, బెడిదేరాజయ్య, గౌటే బాలరాజ్, వరిమడ్ల కనకయ్య, కొంక భాస్కర్, పెద్దోళ్ల ప్రభాకర్, రాంగోళ్ల శీను, పుంటికూరి మంకయ్య, పెద్దోళ్ల సమ్మయ్య, గజ్జల రాజు, మామిడి రాజు, గౌటేసత్తి, కృష్ణ, సున్నంబటి రాజు, గౌటే భాస్కర్, నరిశెట్టి కనకయ్య, దోమల అంజి, గౌటే అరుణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమరాజు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు.

# రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలు



**– రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం**

**– జిల్లా రోడ్ రవాణా అధికారి శ్రీనివాస్**

ములుగు, జనవరి 25 (తీన్మార్ న్యూస్): గురువారం జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను రవాణా అధికారి శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ రోడ్ ప్రమాదాలను నివారించేందుకు అనీ రకాల వాహన దారులు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా ద్వి చక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా కార్యాలయ అధికారులు వాహన దారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



మహబూబాబాద్, జనవరి 25 (తీన్మార్ న్యూస్): మృతుడి కుటుంబాన్ని మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ గురువారం పరామర్శించారు. జిల్లా కేంద్రానికి చెందిన స్టాంపుల విక్రయదారుడు సయ్యద్ యాకూబ్ పాషా తండ్రి సయ్యద్ సలీం(టైలర్) ఇటీవలే అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న తస్లీమా గురువారం వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అతడి మరణం బాధాకరమని మృతుడి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు.

# డివిఆర్ వెంచర్ వద్ద బాధితుల ధర్నా

బొమ్మలరామారం, జనవరి 25(తీన్మార్ న్యూస్): బొమ్మలమరం మండలం, వడపర్తి డివిఆర్ వెంచర్ లో కొనుగోలు చేసిన ప్లాట్ లను ఓ వ్యక్తి కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ బాధితులు న్యాయం చేయాలని గురువారం వెంచర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిఆర్ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేశామని అలాంటి ప్లాట్ల గేటు రాళ్లను తొలగించి ఈదులకంటి దయాకర్ రెడ్డి అనే వ్యక్తి కబ్జా చేసుకుని వ్యవసాయ క్షేత్రం గా మార్చుకున్నాడని ఆరోపించారు. కొనుగోలు చేసిన ప్లాట్లు తిరిగి ఇవ్వాలని వెంచర్ వద్దకు వెళితే బెదిరింపులకు పాల్పడుతున్నార న్నారు ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటు న్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, గ్రామ సర్పంచ్



కృష్ణారెడ్డి, సంధర్ నాయక్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు బాధితులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు**

ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 25(తీన్మార్ న్యూస్): బాలలంతా పాఠశాలకు వెళ్లి చక్కగా విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని సమాజానికి దేశానికి సేవ చేసి మంచి పేరు సంపాదించాలని సర్పంచ్ రాజుల వెంకటేశ్వర్లు సీతమ్మ పిలుపునిచ్చారు. ఆపరేషన్ స్మైల్ 10 లో భాగంగా స్థానిక గందసిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ మై ఛాయిస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమం నిర్వహించారు. బాలలంతా స్వేచ్ఛ స్వాతంత్రాలను అనుభవిస్తూ ఆనందంగా చదువుకునే వాతావరణాన్ని సృష్టించాలని ఆకాంక్షించారు బాల



కార్మికులు లేని సమాజాన్ని నిర్మించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందుకు అందరూ చేయి చేయి కలిపి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా అనేది అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు. అక్రమ రవాణా దారులు ఎక్కడ నుంచో రారని మన చుట్టూనే ఉంటూ మనల్ని గమనిస్తూ మాయ మాటలు చెప్పి ఏ మార్చి మన జీవితాలను నాశనం చేయడానికి పొంచి ఉంటారని కావున అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా బాలికలు మహిళలు వాళ్ళు లక్ష్యం అని కావున ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు ఇంట్లో చెప్పి బయటికి రావాలని అత్యవసర పరిస్థితులలో డైలీ హండ్రెడ్ కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. బాల బాలికలు సెల్ఫోన్ వినియోగం పట్ల అత్యంత జాగ్రత్త



వహించాలని సాధ్యమైనంత తక్కువగా సెల్ ఫోన్ను వాడాలని అనవసరమైన యాప్లు డౌన్లోడ్ చేయవద్దని తెలిపారు. ఆన్లైన్ మోసాల పట్ల ఏదైనా సమస్య ఉంటే 1930 నంబర్ కి సమాచారం అందిస్తే తగు సహాయం పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా అందుతుందని తెలిపారు. ఏఐడి సంస్థ కోఆర్డినేటర్ కే.శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని బాలలపై లైంగి హింస బాలల అక్రమ రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2030 కల్లా ఏ వివాహాలు లేని భారతదేశ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. బాలలందరి చేత బాల్యవివాహాలు చేసుకోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్టియు నరసింహారావు ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, సర్పంచ్ సుజాత, రాజుల వెంకటేశ్వర్లు సీతమ్మ ఉప సర్పంచ్ వీరారెడ్డి ముదిగొండ మండల స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాపయ్య, హై స్కూల్ హెడ్ మాస్టర్ పద్మావతి, గ్రామపంచాయతీ సెక్రెటరీ నరేష్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**- ములుగు ఎంపీపీ శ్రీమతి గంద్రకోట శ్రీదేవి సుధీర్ డిమాండ్**

**- లబ్దిదరుల నిరసన దీక్షకు మద్దతు తెలిపిన ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి**

ములుగు, జనవరి 25 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద దళిత బంధు లబ్దిదారులు చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమనికి ములుగు ఎంపీపీ గురువారం హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ దళితుల అభ్యునతి కోసం వారి జీవితాలలో వెలుగులు నింపాలని వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఒక సహృదయం తో చేపట్టిన పథకమే ఈ దళిత బంధు పథకం గత ప్రభుత్వం మరియు కలెక్టర్ ఎంపిక చేసిన రెండొవ విడుత దళిత బంధు లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమచేయడం కోసం గత



ప్రభుత్వం కలెక్టర్ మరియు ఎస్సి కార్పొరేషన్ లో 26.49 లక్షల రూపాయలను విడుదల చేసింది ఎన్నికల కోడ్ రావడం వలన తాత్కాలికంగా వారి ఖాతాలలో జమ చేయలేక పోయింది కావున ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పై చిన్న చూపు చూడకుండా వారికి అకౌంట్ లలో నిధులను జమ చేయవలసిందిగా ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక జాన్ పహాడ్ దర్గా

**- ఇతర రాష్ట్రాల నుండి భారీగా రానున్న భక్తులు**


**- భారీగా పోలీసు బందోబస్తు**

**- నేడు గంధం ఊరేగింపు**

పాలకవీడు, జనవరి 25(తీన్మార్ న్యూస్): మత సమరస్యానికి ప్రతీకాగా నిలిచిన జానపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవ వేడుకలు గురువారం తెల్లవారుజామున గుసుల్ షరీఫ్ ప్రారంభమైన్నాయి. ఈ వేడుకను మూడు రోజుల పాటి ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. మొదటి రోజు గుసుల్ షరీఫ్ రెండవ రోజు గంధం ఊరేగింపు మూడవ రోజు పూజలు నిర్వహించి సాయంత్రం వేళ చీకటి పడే సమయానికి దీపారాధన చేసి ఉర్సు వేడుకలను ముగిస్తారు. గురువారం రాత్రి వక్ఫ్ బోర్డు నుండి తెచ్చిన గంధన్ని వాక్ఫ్ బోర్డు అధికారులు దర్గాలోని బాబా సమాధులపై ఎక్కించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బుధవారం రాత్రి నుంచే ఫకిర్లు దర్గాకు చేరుకొని రాత్రంతా ఆటపాటలతో భక్తులను ఎంతగానో అలరింపజేశారు.

**నేడు గంధం ఊరేగింపు**





హైదరాబాద్ వక్ఫ్ బోర్డు నుండి తెచ్చిన గంధన్ని ముజావర్లు తెచ్చిన గంధన్ని దర్గా కాంట్రాక్టర్లు తెచ్చిన గంధన్ని దర్గాకు కొంత దూరంలో ఉన్న చందన్ ఖాన్ లో పెట్టి దర్గా కు వచ్చే ప్రజాప్రతినిధులు అధికారులతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ గంధన్ని బిందెలో పెట్టి దర్గా చుట్టుపక్కల గ్రామాలలో గుర్రంపై ఊరేగింపు చేసి దర్గాలోని బాబా సమాధులపై సమర్పిస్తారు.

**లక్షకు పైగానే హాజరుకానున్న భక్తులు**

ఉత్సవాలలో ప్రధానమైన ఘట్టం గంధం ఊరేగింపు కావడంతో విశేషం ఉర్సు ఉత్సహాల్లో పాల్గొనేదుకు తెలుగు రాష్ట్రలతోపాటు వివిధ రాష్ట్రలకు చెందిన భక్తులు హాజరయ్యే అవకాశముందని వక్ఫ్ బోర్డు అధికారులు తెలుపుతూన్నారు.

**హాజరుకాన్నాను మంత్రి**

ఈ ఉత్సహాలలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ప్రముఖులు హాజరుకానున్నారు.


# మాంటిస్సోరి స్కూల్ అక్రమాలపై ఎంఈఓ విచారణ

**- చర్యలు తీసుకోవాలంటూ పేరెంట్స్ లిఖితపూర్వక డిమాండ్**

**- అధిక ఫీజు తీసుకున్నారని ఎస్ ఎస్ సి విద్యార్థుల లిఖిత పూర్వక వివరణ**

**- పూర్తి నివేదిక డీఈఓ కు సమర్పిస్తానన్న ఎంఈఓ**

రాజాపేట, జనవరి 25(తీన్మార్ న్యూస్): రాజపేటలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో జరుగుతున్న అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై విద్యాశాఖ గురువారం విచారణ చేపట్టింది. ఎంఈఓ జంగిటి కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి బృందం పాఠశాలను సందర్శించి విచారణ జరిపారు. అధిక ఫీజులు, పుస్తకాలు యూనిఫామ్, టై బెల్టు అధిక ధరలకు పాఠశాలలో విక్రయించడం, పేరెంట్స్ పట్ల కనీస గౌరవ మర్యాద లేకపోవడం, పాఠశాలలో కనీస వసతులు లేకపోవడం, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు లేకపోవడం, విద్యార్థులను వాతలు వచ్చేలా దండించడం, సరిగ్గా వసతులు లేని బస్సులను నడిపించడం, ఫేక్ పేరెంట్స్ కమిటీ తో డబ్బులు దండుకోవడం, కొందరి పేరెంట్స్ పై ఆరోపణలు చేస్తూ బెదిరించడం, ఎస్ఎస్సి పరీక్ష ఫీజు ఎక్కువగా వసూలు చేయడం, అబద్ధాలాడుతూ కొందరి పిల్లల్ని మానసికంగా



బాధపెట్టే ప్రధానోపాధ్యాయురాలు ఉండడం, రెండు సంవత్సరాలుగా నిబంధనలను ఉల్లంఘిస్తూ కేవలం డబ్బు కోసమే పాఠశాలను నడపడం వివరాలను పేరెంట్స్ లిఖితపూర్వకంగా ఎంఈఓ కు ఫిర్యాదు చేశారు. పాఠశాలకు వచ్చిన పదవ తరగతి విద్యార్థులందరి నుండి ఎస్ఎస్సి పరీక్ష ఫీజు 125 రూపాయలకు బదులు 700 రూపాయలు వసూలు చేసినట్లు విద్యార్థులు లిఖితపూర్వకంగా ఎంఈఓ కు అందజేశారు. పూర్తి వివరాలను సేకరించిన ఎంఈఓ జంగిటి కృష్ణ బృందం జిల్లా విద్యాధికారికి నివేదిక సమర్పించనున్నట్లు విద్యాశాఖ ఆదేశాల మేరకు తర్వాత చర్యలు ఉంటాయని ఆయన చెప్పారు.

# నిధులు మంజూరు చేయాలని మంత్రి కోమటిరెడ్డి కి బుడిగ పెంటయ్య గౌడ్ వినతి

రాజాపేట, జనవరి 25(తీన్మార్ న్యూస్): రఘునాథపురం గ్రామ అభివృద్ధి కోసం, సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లకు వినతి పత్రం అందజేశారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెబుతూ ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలో పాల్గొన్న సందర్భంగా వారికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, మురికి కాల్వ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని బుడిగ పెంటయ్య గౌడ్ కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన చెప్పారు. నిధుల మంజూరు కి సానుకూలంగా స్పందించడంతో బుడిగ పెంటయ్య గౌడ్ కృతజ్ఞతలు చెప్పారు.



# శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మాణ మొక్కులో భాగంగా గండ్ర జ్యోతి పాదయాత్ర

**- 5వ రోజు మహబూబాబాద్ జిల్లాకు చేరుకున్న గండ్ర జ్యోతి పాదయాత్ర**

వరంగల్, జనవరి 25 (తీన్మార్ న్యూస్ ): భూపాలపల్లిలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఆలయం పూర్తయితే భూపాలపల్లి నుండి తిరుమల తిరుపతి వరకు పాదయాత్రగా వస్తానని మొక్కుకున్న మొక్కులో భాగంగా భూపాలపల్లి బిఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గత ఐదు రోజులుగా చేపట్టిన తిరుమల తిరుపతి పాదయాత్ర గురువారం వరకు మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి వరకు చేరుకోవడం జరిగింది. ఈ యాత్రలో ఆమె వెంట ప్రజలు, నాయకులు జవ్వాజి రమేష్, ముప్పారపు రమేష్, ప్రవీణ్ ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.



# 2024-25: వ్యవ'సాయం' అందుతుందా..?

భారత్‌లో ఉపాధి కల్పించే రంగాల్లో వ్యవసాయం కీలకపాత్రం పోషిస్తోంది. దేశంలో 42 శాతం మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు.

రైతు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోదీ సర్కారు హామీ గతంలో కరోనా, ఆర్థిక సంక్షోభాల కారణంగా పూర్తి కాలేదు. అసలే ఆర్థిక మాంద్యం భయాలతో ఉద్యోగాల కోతలు ఆందోళన కలిగిస్తున్నాయి.

ఈ సమయంలో దేశంలో అత్యధిక మందికి ఉపాధి కల్పించే వ్యవసాయ రంగంపై దీని ప్రభావం పడకుండా చూసుకోవడం కేంద్రానికి సవాలుగా మారనుంది. దీనికి తోడు వ్యవసాయం ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా చర్యలు తీసుకోవడం కీలకం. అప్పుడే ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా అన్నదాత ఆదాయం హెచ్చవుతుందని నిపుణలు చెబుతున్నారు. ఎన్నికల ముందు బడ్జెట్ కావడంతో నీటిపారుదల రంగానికి కేటాయింపులు, నాణ్యమైన విత్తనాలు, టెక్నాలజీ వంటివి ఆర్థిక మంత్రికి కీలకంగా మారనున్నాయి.

**సవాలు విసురుతున్న పరిస్థితులు..**

వ్యవసాయ, పశుపోషణ రంగానికి కీలకమైన డీజిల్, విద్యుత్తు, పశువుల దాణా, మేత ఖర్చులు విపరీతంగా పెరిగాయి. వ్యవసాయ రంగంలో ద్రవ్యోల్బణం గత కొన్ని నెలలుగా పెరుగుతోంది. విపరీత వాతావరణ పరిస్థితులు పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపించాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఈ ఏడాది ఆలస్యం కావడంతో పంట దిగుబడుల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. దాంతో కొన్ని ప్రాంతాల్లో ఆహారకొరత ఏర్పడుతోంది. వ్యవసాయ ఎగమతులు తగ్గుతున్నాయి. భారీ ఉష్ణోగ్రతలు గోధుమ పంటను దెబ్బతీశాయి. గోధుమలు, చక్కెర ఉత్పత్తులను కేంద్రం ఇప్పటికే నిలిపేసింది.

**ఆధునికీకరణకే పెద్దపీట..**

భారత్‌లో వ్యవసాయం సంప్రదాయ పద్ధతుల్లోనే జరుగుతోంది. దీనికి భిన్నంగా ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగం పెరుగుతోంది. దీంతో వాటి ఉత్పత్తుల నాణ్యత కూడా మెరుగుపడుతోంది. ఈ నేపథ్యంలో మన రైతులు అంతర్జాతీయ మార్కెట్లతో పోటీ పడలేని పరిస్థితి నెలకొంది. భారత్‌లో రైతుల ఉత్పత్తి.. అంతర్జాతీయ మార్కెట్ల అంచనాలకు మధ్య చాలా అంతరం ఉంది. ప్రభుత్వం వ్యవసాయ రంగంలో టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించే పాలసీలను తీసుకురావాల్సి



ఉందని చాలామంది అభిప్రాయపడుతున్నారు. రైతులకు సాంకేతికత, దానికి సంబంధించిన పరికరాలు చౌకగా లభించేందుకు ఈ రంగంలోని స్టార్టప్‌లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని చెబుతున్నారు.

వ్యవసాయ రంగంలో టెక్నాలజీని తీసుకురావడానికి 2022 బడ్జెట్‌లోనే పునాదులు వేశారు. కిసాన్ డ్రోన్లను ప్రమోట్ చేసేలా అగ్రిటెక్ స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు నాబార్డ్ కింద ఓ నిధిని ఏర్పాటు చేసింది. బ్లాక్‌చైన్, కృత్రిమ మేధ, డ్రోన్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌ను వ్యవసాయ రంగానికి అన్వయించడమే అసలైన సవాలు. 2024-25 బడ్జెట్‌లో వీటికి ప్రత్యేక కేటాయిపులు చేయడంతో పాటు.. పన్ను రాయితీలు ఇవ్వాలని కొందరు కోరుతున్నారు.

**వ్యవసాయ రుణాలు రూ.22-25 లక్షల కోట్లు..?**

2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణాల లక్ష్యాన్ని రూ.22-25 లక్షల కోట్లకు పెంచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈమేరకు ఫిబ్రవరి 1న ప్రవేశ పెట్టనున్న తాత్కాలిక బడ్జెట్‌లో ప్రతిపాదిస్తారని సమాచారం. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణాలు అందుబాటులోకి వచ్చేలా చూడాలని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.20 లక్షల కోట్లు. ప్రస్తుతం రూ.3 లక్షల వరకు ఇచ్చే స్వల్పకాల వ్యవసాయ రుణాలపై 2% వడ్డీ రాయితీని ప్రభుత్వం ఇస్తోంది.

అందువల్లే రూ.3 లక్షల వరకు రుణాలు 7% వడ్డీ రేటుకే లభిస్తున్నాయి. గడువులోపు బకాయిలు తీర్చేవారికి అదనంగా మరో 3% వడ్డీ మినహాయింపూ ఉంటుంది. దీర్ఘకాల రుణాలనూ రైతులు తీసుకోవచ్చు కానీ.. మార్కెట్ రేటు ప్రకారమే వడ్డీ రేటు ఉంటుంది.

# భూ సేకరణ సరే.. పరిశ్రమలేవీ?



గుత్తి,: కరవు జిల్లా అనంతపురంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని తెదేపా ప్రభుత్వం అప్పట్లో రూ.కోట్లు విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ భూములు సేకరించింది. వాటిని అయిదేళ్ల కిందట రెవెన్యూ అధికారుల నుంచి ఏపీఐఐసీ స్వాధీనం చేసుకుంది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆ భూములు ఎక్కడున్నాయో ప్రస్తుత అధికారులకు తెలియడం లేదు. కేవలం దస్త్రాల్లోనే కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలకు అనువైన భూములున్నాయి. కొన్ని నియోజకవర్గల్లో వంద ఎకరాల చొప్పున సేకరించగా మరికొన్ని చోట్ల వేల ఎకరాలు సేకరించారు. సూక్ష్మ చిన్న, మధ్యతరహా ఇండస్ట్రీయల్ ఎంటర్‌ప్రైజెస్‌కు భూములు ఇచ్చారు. కదిరిలో సుమారు 500 ఎకరాలకుపైగానే ప్రభుత్వ భూములు సేకరించారు. కళ్యాణదుర్గంలో వెయ్యి ఎకరాలు సేకరించి వదిలేశారు. శింగనమల నియోజకవర్గంలోని రాచనపల్లి వద్ద తోళ్ల పరిశ్రమ కోసం భూమి సేకరించారు. సేకరించిన భూమిలో తోళ్ల పరిశ్రమకు సంబంధించన భవనాన్ని నిర్మించారు. అందులో పరిశ్రమల ఏర్పాటు కాలేదు. భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. జిల్లాలో చర్మకారులకు ఉపాధి కల్పించాలని అప్పట్లో తెదేపా ప్రభుత్వం భావించి పలు నియోజకవర్గాల్లో భూములు సేకరించింది. గుత్తి మండలంలోని మార్నేపల్లి వద్ద 120 ఎకరాల అసైన్డ్ భూములను సేకరించారు. ఆ భూములు ఇప్పటికీ నిరుపయోగంగానే ఉన్నాయి. దాంతో ఎస్సీలకు ఉపాధి ఎండమావిగానే మిగిలింది. రూ.50 కోట్లతో లెదర్‌పార్కు ఏర్పాటు చేసేందుకు తెదేపా ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో తోళ్లపరిశ్రమలను శింగనమల, గుంతకల్లు, కళ్యాణదుర్గం, మడకశిర నియోజకవర్గాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. మినీ, మేజర్ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అడుగులు వేసింది. ప్రభుత్వం మారిపోవడంతో ఆ లక్ష్యం నెరవేరలేదు. ఉమ్మడి జిల్లాలో చర్మకారులకు తోళ్ల ఉత్పత్తుల తయారీకి సంబంధించి అప్పట్లో ప్రభుత్వం చెన్నైలో శిక్షణ కూడా ఇప్పించింది. తోళ్ల పరిశ్రమల వద్ద పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తామని అప్పట్లో ప్రభుత్వం చెప్పింది. పరిశ్రమల్లో పని చేసే వారి పిల్లల కోసం పాఠశాలలు, కార్మికులకు క్వార్టర్లు నిర్మించాలని భావించారు. అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పరిశ్రమల ఊసే ఎత్తడం లేదు. నాలుగున్నర ఏళ్లు పూర్తి అయినా జిల్లాలో ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయలేకపోయింది. ఫలితంగా భూములు అన్యాక్రాంతం అయ్యే పరిస్థితి నెలకొంది. జిల్లాలోని గుంతకల్లు, గుత్తిలో 1976లో ఏపీఐఐసీ అధికారులు పరిశ్రమలు ఏర్పాటు చేశారు. గుంతకల్లులో 52 ఎకరాల్లో, గుత్తిలో 50 ఎకరాల్లో పారిశ్రామిక వాడలను నెలకొల్పారు. తాజాగా పారిశ్రామిక వాడల విస్తరణకు గుంతకల్లు మండలంలోని గొల్లలదొడ్డి వద్ద 60 ఎకరాల భూమిని సేకరించాలని ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. గుత్తిలో సర్వేనెంబర్ 549లో 55ఎకరాలను పరిశ్రమల ఏర్పాటుకు కావాలని రెవెన్యూ అధికారులను ఏపీఐఐసీ అధికారులు కోరగా భూ సేకరణ చేశారు. తరువాత ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలా పరిశ్రమలకు సేకరించిన భూములు నిరుపయోగంగా మారాయి. తెదేపా ప్రభుత్వం ఆదేశించడంతో పరిశ్రమలకు భూములు సేకరించాం. ప్రతి నియోజకవర్గంలో వంద ఎకరాలు సేకరించి ఏపీఐఐసీకి ఇచ్చాం. తరువాత ఆ భూములు ఏమయ్యాయో తెలీదు. కళ్యాణదుర్గంలోనే వెయ్యి ఎకరాలు సేకరించాం. ఏపీఐఐసీ అధికారులు ఆ భూములను స్వాధీనం చేసుకున్నారు.

# చేనేతల ఆత్మగౌరవం కోసం పోరాడదాం



ధర్మవరం,: చేనేతల ఆత్మగౌరవం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని అఖిల భారత చేనేత సమాఖ్య అధ్యక్షుడు బండారు ఆనందప్రసాద్ పేర్కొన్నారు. సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలకు చేనేతలు వెళ్లాలన్నారు. ధర్మవరంలోని ప్రణవ్ ఫంక్షన్ హాలులో చేనేత కులాల సమావేశం నిర్వహించారు. కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, అఖిల భారత చేనేత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివరాంప్రసాద్, నాయకుడు డి.కె.నాగరాజు, జయశ్రీ, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన చేనేత ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందప్రసాద్ మాట్లాడుతూ చేనేతలకు సీట్లు ఇవ్వని పార్టీని, చేనేతల సమస్యలు, సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాన్ని, శాసనసభ్యులను పక్కన పెట్టాలన్నారు. చేనేతలు చట్ట సభలకు వెళ్లకపోవడంతో చేనేత మంత్రిత్వ శాఖ ఇతర కులాల వారు నిర్వహిస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి రాకుండా రాజకీయంగా ఎదిగేందుకు చేనేతలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి ధైర్యంగా ముందుకు రావాలన్నారు. జనవరి 29న ధర్మవరంలో 'చేనేత సత్తా' భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని, అందుకు నాయకులు సన్నద్ధం కావాలని బండారు ఆనందప్రసాద్ పిలుపునిచ్చారు. చేనేతలకు తాను అండగా నిలుస్తానని మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ధర్మవరంలో నిర్వహించే బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఆ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు ప్రకాశ్, గిర్రాజు రవి, పోలా వెంకటనారాయణ, గిర్రాజు నగేశ్, చంద్రమౌళి, చింతా శ్రీనివాసులు, గడ్డం పార్థసారథి, గడ్డం శ్రీనివాసులు, బండారు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీలో జగన్ వైఫల్యం: ఎస్‌యూసీఐ

అనంతపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్‌యూసీఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి సప్తగిరి కూడలి వరకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేఎస్ఆర్ కళాశాల వద్ద రోడ్డుపై సభ నిర్వహించారు. ఈ సభలో ఎస్‌యూసీఐ(సీ) పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి.ఎస్.అమర్‌నాథ్, జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు తీవ్రతరం అవుతుండటంతో ఉద్యమాలు పుట్టుకొస్తున్నాయని, అయితే ఆ ఉద్యమాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కర్కశంగా అణిచివేస్తున్నాయన్నారు.




ఉద్యోగాలను భర్తీ చేయడంలో జగన్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆరోపించారు. వివిధ పన్నులు, స్మార్ట్‌మీటర్ల పేర్లతో సామాన్యులపై విద్యుత్ భారం మోపుతున్నారని దుయ్యబట్టారు. వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. పెంచిన విద్యుత్తు ఛార్జీలు, నిత్యావసర సరకుల ధరలు అరికట్టాలని కోరారు. ఎస్‌యూసీఐ నాయకులు లలిత, సుబ్రహ్మణ్యం, తబ్రేజ్, నాగరాజు, కిషోర్, మహేశ్, నరేంద్ర, సురేశ్, వివిధ రంగాలకు చెందిన కార్మికులు, రైతులు, యువత పాల్గొన్నారు.

# యంత్రాల రొద.. వన్యప్రాణులు విలవిల



పలమనేరు,: అభివృద్ధి పనుల పేరుతో అటవీ ప్రాంతంలోని కొండలను యంత్రాలతో పిండి చేస్తుండటం వన్యప్రాణులకు ఇబ్బందిగా మారింది. స్వేచ్ఛగా తిరిగేచోట రణగొణ ధ్వనులు, యంత్రాల చప్పుళ్లు, మనుషుల అలికిడితో మూగజీవాలు గ్రామాల్లోకి పరుగుతీస్తున్నాయి. పంటలను ధ్వంసం చేస్తూ.. మనుషులపై దాడులు చేస్తున్నాయి. రెండునెలల వ్యవధిలో పశ్చిమ ప్రాంతంలోని మూడు నియోజకవర్గాల్లోని ఎక్కడో ఒకచోట ఏనుగులు దాడుల కొనసాగాయి. వీటిని అరికటేందుకు చర్యలు తీసుకోకుండా అభివృద్ధి పనులకు అవసరమంటూ అటవీ ప్రాంతంలోని కొండలను గ్రావెల్ తవ్వకాలకు అనుమతులిచ్చేశారు. ప్రస్తుతం కర్ణాటక నుంచి తమిళనాడు కలిపేలా నిర్మిస్తున్న ఎక్స్‌ప్రెస్ వే పనులు పలమనేరులో వేగంగా సాగుతున్నాయి. ఇందుకు అవసరమైన మట్టిని మొగిలి గ్రామ సమీపంలో కొండ నుంచి తవ్వి తీసుకునేలా గుత్తేదారు సంస్థకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఈక్రమంలో నెలరోజులుగా ఈ ప్రాంతంలో జోరుగా తవ్వకాలు జరుగుతున్నాయి. యంత్రాలతో పనులు చేస్తుండటంతో ఇబ్బందిగా మారింది. వాహనాల వృక్షాలను సైతం నరికేశారు. దీంతో ఈ ప్రాంతంలో ఏనుగుల సంచారం గణనీయంగా తగ్గిపోయింది. పొరపాటున అటుగా వచ్చినా శబ్దాల ధాటికి భయపడి వెళ్లిపోతున్నాయి. ప్రకృతి విధ్వంసం ఇలా సాగితే వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై ఆందోళన

గుడుపల్లె:ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసుకున్న వైసీపీ నాయకుడి నుంచి భూమిని స్వాధీనం చేసుకుని ఆక్రమణదారుడిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థులు, తెదేపా, జనసేన శ్రేణులు గుడుపల్లెలో నిరసన చేపట్టాయి. గుడుపల్లె మండలం పెద్దగొల్లపల్లె గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమి, గుడివంక వేపమానుకొండపై ఆలయ సమీపంలోని సుమారు ఐదు ఎకరాల భూమి కబ్జాచేసిన పాలక పక్షనాయకుడు సదరు భూమిలో బోరుబావి తవ్వేందుకు సన్నాహాలు చేస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. గతంలో ఆలయ ధర్మకర్త నారాయణప్ప స్వామివారి దర్శనార్థం తరలివచ్చే భక్తులకు సౌకర్యంగా వినియోగించుకుంటున్న భూమి అన్యాక్రాంతం కావడంపై సంబంధిత రెవెన్యూ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారు. దీనిపై అధికారులు హెచ్చరించినా తన ప్రయత్నాలు కొనసాగడంపై ఎట్టకేలకు గామస్థులతో కలసి మండల తెదేపా అధ్యక్షుడు టీఎం బాబు, మండల జనసేన అధ్యక్షుడు అమీర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్యకర్తలు నాయకులు అన్యాక్రాంతమైన భూమి దగ్గరకు చేరుకుని అక్కడ నిరసన తెలిపారు. గ్రామస్థులతో తహసీల్దారు గురప్ప మాట్లాడుతూ సదరు భూమికి ఎటువంటి పట్టాలు ఇవ్వలేదని తెలియజేశారు. ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు.

# నిధులొచ్చేనా... నష్టం పూడేనా?



తిరుపతి: ఒండేళ్ల కిందట నవంబరులో కురిసిన భారీ వర్షానికి జిల్లా పరిధిలోని కల్వర్టులు, రహదారులు పెద్ద ఎత్తున దెబ్బతిన్నా తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టారు. మిగ్‌జాం తుపానుకు జిల్లా వ్యాప్తంగా రహదారులకు రూ.391.77 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. తిరుపతి డివిజన్ పరిధిలో 62, గూడూరు డివిజన్ పరిధిలో 88 రహదారులు, ఆరు కల్వర్టులు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. ఈసారైనా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ప్రయాణ నరకాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోంది. రెండేళ్ల కిందట దెబ్బతిన్న కల్వర్టులు, హైలెవల్ వంతెనలు, రహదారుల నిర్మాణానికి రూ.166.53 కోట్లు ఖర్చవుతుందని అంచనావేసి ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికీ తాత్కాలిక వంతెనలపైనే వాహనదారులు ప్రయాణించాల్సిన దుస్థితి. ఇవి ప్రమాదకరంగా ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. తాత్కాలికంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయడంలేదు. దీంతో పనులు చేపట్టేందుకు గుత్తేదారులు వెనుకాడుతున్నారు. ప్రభుత్వం రెండేళ్ల కిందట దెబ్బతిన్న వంతెనలతోపాటు ఇప్పుడు మరమ్మతులు చేయాల్సిన వాటికి నిధులు విడుదల చేస్తే వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. మిగ్‌జాం తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లింది. రహదారులు భారీగా కోతకు గురయ్యాయి. ప్రధానంగా సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల పరిధిలో ఎక్కువ నష్టం జరిగింది. గూడూరు పరిధిలో ఆర్అండ్‌బీ అంచనా మేరకు రూ.233.67 కోట్ల మేరకు నష్టం జరిగింది. తిరుపతి డివిజన్ పరిధిలో రూ.128.10 కోట్ల వరకు ఉండగా ప్రజల రవాణాకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా రూ.23.77 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించారు. ఈ నిధులు విడుదల చేస్తే తొలుత తాత్కాలిక పనులుచేపట్టనున్నారు.

# సకాలంలో వైద్యం అందక గాల్లో కలుస్తోన్న ప్రాణాలుపట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు



చిత్తూరు: జిల్లాలో జాతీయ రహదారులు అధికంగా ఉన్నాయి. ప్రయాణాలు పెరిగాయి. వాహనాల వేగమూ ఎక్కువైంది. ఈ నేపథ్యంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో మనుషుల ప్రాణాలు గాల్లో కలవడం, శాశ్వత అంగ వైకల్యం సంభవించడం వంటి ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను అతలాకుతలం చేస్తున్నాయి. అదే గాయపడ్డ వ్యక్తికి సకాలంలో ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి గట్టెక్కించవచ్చు. ఇందుకు ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకం. అందులో నిపుణులైన వైద్యులను నియమిస్తే బాధితుడు త్వరగా కోలుకుని సాధారణ జీవితాన్ని గడపటానికి అవకాశం ఉంటుంది. ఇంతటి కీలకమైన కేంద్రాల ఏర్పాటు జిల్లాలో ప్రతిపాదనల దశకే పరిమితమైంది. ఈ అంశంపై ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా జాతీయ రహదారులే ఆధారం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న చిత్తూరు- తచ్చూరు, బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ వే మినహా చిత్తూరు- తిరుపతి, చెన్నై- బెంగళూరు, కడప- చెన్నై, కర్నూలు- రాణిపేట తదితర రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వాహనదారులు గమ్యస్థానం చేరుకోవడానికి అధిక వేగంతో వెళుతున్నారు. వాహనాలు అదుపు తప్పడం, ముందు వెళుతున్న వాహనాన్ని ఢీ కొడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతినెలా సుమారు 30 మంది వరకు ప్రాణాలు కోల్పోతుండగా దాదాపు 60- 70 మంది క్షతగాత్రులవుతున్నారు. వీటితోపాటు మంటలు అంటుకోవటం, ప్రమాదవశాత్తు ఇంటి మీద నుంచి కింద పడటం లాంటి సందర్భాల్లో ట్రామా సేవలు ఎంతో అవసరం. నెల్లూరు మళ్లించినా కళ్లప్పగించి..: గతంలో జిల్లా వైద్యశాలకు ట్రామా కేర్ కేంద్రం మంజూరు కాగా నెల్లూరులోని ప్రజాప్రతినిధులు అక్కడికి మళ్లించుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో నగరి, పలమనేరు, కుప్పం ప్రాంతీయ ఆసుపత్రుల్లో ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు స్పందిస్తే జిల్లా కేంద్రంలోనైనా ట్రామా కేర్ కేంద్రం మంజూరయ్యే అవకాశం ఉంది. ఒక్కటీ లేక..: జిల్లావ్యాప్తంగా ట్రామా కేంద్రం ఒక్కటి కూడా లేదు. డీఆర్సీ, జడ్పీ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ఈ అంశంపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప ప్రభుత్వంపై ఏమాత్రం ఒత్తిడి చేయడంలేదు. దీంతో జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో నామమాత్రంగా చికిత్స చేసి పంపిస్తున్నారు. మరింత మెరుగైన వైద్యానికి తిరుపతి, వేలూరుకు వెళ్లాల్సి వస్తోంది. కుప్పం వాసులు సమీపంలోని ప్రైవేటు బోధనాసుపత్రి మెట్లు ఎక్కుతున్నారు. తిరుపతి, వేలూరు వెళ్లాల్సిందే..: జాతీయ రహదారుల పక్కన ఉన్న ఆసుపత్రుల్లో లేదా సమీపంలో ట్రామా కేర్ కేంద్రాలు ఉండాలని కేంద్రం స్పష్టం చేసింది. భవనాల నిర్మాణానికి, వైద్య పరికరాల కొనుగోలుకు అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం కొంతమేర ఇస్తుంది. మరికొంత రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఈమేరకు ప్రతిపాదనలు పంపి ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ఎంపీలదే. ఒకవేళ అక్కడి నుంచి మంజూరు కాకపోయినా ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని ముందడుగు వేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే. ట్రామా కేంద్రాలు ఏర్పాటైతే ఆర్థో, ఎనస్తీషియా, జనరల్ సర్జన్, న్యూరో సర్జన్, ప్లాస్టిక్ సర్జన్, రేడియాలజిస్ట్ వంటి వైద్య నిపుణులతోపాటు సీటీ స్కాన్, అల్ట్రాసౌండ్ స్కాన్, బ్లడ్ బ్యాంకు తదితర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి.

# పనులకెళ్తే గిట్టుబాటు కరవు- కూలీల అనాసక్తి



చిత్తూరు:ఉపాధి హామీ పథకంలో నిబంధనల కారణంగా కూలి గిట్టుబాటు కావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. వ్యవసాయ పనులు, భవన నిర్మాణ పనులకు వెళ్తే రోజుకు రూ.400-500 వస్తోందని, ఉపాధి పనుల్లో పనికి తగ్గ వేతనం అందడం లేదని వాపోతున్నారు.. ఉపాధి హామీలో కూలీలకు ఈ ఏడాది గరిష్ఠ వేతనం ప్రభుత్వం రూ.272గా నిర్ణయించినా, ఆ మేరకు అందడం లేదు. ఏడాదిలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి వంద రోజుల పనిరోజులు కల్పించడం, ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ఠ వేతనం అందుకునేలా పని చూపడం లక్ష్యంగా ఉపాధి పనుల ప్రణాళిక రూపొందిస్తారు. గతేడాది గరిష్ఠ వేతనం రూ.248గా నిర్ణయిస్తే, సగటున రూ.215 పొందారు. ఈ ఏడాది గరిష్ఠ వేతనం రూ.272కు పెంచినా రూ.200 మించి పొందలేకున్నామని కూలీలు వాపోతున్నారు. దీనికితోడు గతేడాది నుంచి వేసవి భత్యాన్నీ కేంద్రం నిలిపేయడంతో కూలీలకు గిట్టుబాటు కావడం లేదు. నరేగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం సొంత అవసరాలకు మళ్లించకుండా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పథకం అమలును పూర్తిగా తన పరిధిలోకి తీసుకుంది. నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) రూపొందించిన పోర్టల్‌లో అన్ని వివరాలు నేరుగా అప్‌లోడ్ చేయాలి. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో ఈ పోర్టల్ పనిచేస్తుంది. కొత్త వ్యవస్థ వచ్చాక పథకం అమలులో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో పనులకు వెళ్లే కూలీలకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఉపయోగించేవారు. ఎన్ని రోజులు పని చేసినా గరిష్ఠ వేతనం పొందే వరకూ ఒక పనిదినంగా చూపేవారు. దీనివల్ల కూలి డబ్బు గిట్టుబాటు కావడంతో పాటు ఎక్కువ రోజులు పని దొరికేది. ఈ ఏడాది ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌లోకి మారిన తరవాత ఒక రోజులో ఎంత పని చేసినా ఒక పని దినం పూర్తయినట్లు లెక్క. దీంతో ఒక రోజులో రూ.200 మించి పని చేయలేకపోతున్నారు. కొన్ని మండలాల్లో రోజుకు రూ.వంద కూలి కూడా రావడం లేదు. గతంలో పని ప్రదేశాల్లో నీడ, వసతి కల్పించే వారు. కొద్దిసేపు సేదదీరి మళ్లీ పని చేయడానికి అవకాశం ఉండేది. ఈ ఏడాది పనుల వద్ద నీడ కోసం పట్టలు పంపిణీ చేసినా క్షేత్ర స్థాయి సిబ్బంది వాటిని ఉపయోగించడం లేదు. ఆ ప్రభావం పనులపై పడి కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.

# ఒకే పనికి వేర్వేరు జీతాలువీఆర్వోలకు తప్పని వెట్టిచాకిరీ

గూడూరు,:ప్రభుత్వ శాఖల్లో కీలమైన రెవెన్యూ ఉద్యోగులు వేతన వివక్ష, వెట్టిచాకిరీని ఎదుర్కొంటున్నారు. ఒకే విధులు నిర్వహించే వీఆర్వోలకు వేర్వేరు జీతభత్యాలు ఇవ్వడంపై ఉద్యోగులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత తెదేపా ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ ద్వారా వీఆర్ఏలుగా ఎంపికైనవారు పరీక్షలో పాసైన వెంటనే జూనియర్ సహాయకుడి పేస్కేల్ అమలు చేయాల్సి ఉన్నా వారికీ రెండేళ్ల ప్రొబేషనరీ కాలం అమలుచేస్తూ కన్సాలిడేటెడ్ వేతనం రూ.15,000 ఇస్తున్నారు. సచివాలయ వ్యవస్థలో భాగంగా 2019లో నియమితులైన వీఆర్వోల వేతనంతో పోల్చితే ఇది సగమే కావడం గమనార్హం. సమస్యలపై రెవెన్యూ సంఘం పోరాటం చేస్తున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకుండా పోయింది. ఉమ్మడి జిల్లాలో 1,550 మంది వరకు గ్రామ రెవెన్యూ అధికారులు విధుల్లో ఉన్నారు. వీరిలో రెగ్యులర్ ఉద్యోగులకు రూ.30 వేల వరకు జీతభత్యాలు ఇస్తున్నారు. రికార్డు అసిస్టెంట్లుగా ఉన్నవారికి కన్సాలిడేటెడ్ పే కింద రూ.15 వేలు ఇస్తున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలో కలిపి ఇలా 700 మంది పైగా పనిచేస్తున్నట్లు సమాచారం. సచివాలయ వ్యవస్థతోపాటు కొందరు కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లోనూ పనిచేస్తున్నారు. అందరికీ ఒకే పని విధానం అమల్లో ఉండగా జీతభత్యాల్లో మాత్రం వ్యత్యాసం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. తెదేపా హయాంలో జిల్లాలో 39 మందికి పదోన్నతి ఇవ్వగా ఒకేవిధంగా వేతనాలు చెల్లించిన పరిస్థితి కాగా వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పదోన్నతులు ఇచ్చి రూ.15,000 చెల్లిస్తోంది.



# అందరికీ అల్పాహారం.. శ్రేయస్కరం



కొత్తగూడెం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద కుటుంబాల పిల్లలకు ప్రభుత్వం అమలు చేసే అల్పాహార పథకం ఎంతో ఉపయోగపడుతోంది. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పొద్దున ఏం తినకుండానే తరగతులకు హాజరయ్యే పరిస్థితి. ఈ క్రమంలో బాలికలు చాలామంది రక్తహీనత సమస్యను ఎదుర్కొంటున్నట్లు సర్వేల్లో తేలింది. ఖాళీ కడుపుతో నీరసంగా కూర్చుంటున్న బాలలు చదువుపై ఏకాగ్రత కోల్పోతున్నారని గత ప్రభుత్వం గ్రహించింది. 'ముఖ్యమంత్రి అల్పాహారం' పథకాన్ని 2023, అక్టోబరు 6న ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాలో తొలుత నియోజకవర్గానికి ఒకటి చొప్పున, ఆ తర్వాత భద్రాద్రి జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున ప్రయోగాత్మకంగా పథకాన్ని అమలు చేయడం ప్రారంభించారు. విద్యార్థుల పోషణ, హాజరు పెంపు, చదువులో ప్రగతి సాధించే ఉద్దేశంతో, దశల వారీగా అన్ని బడుల్లో అల్పాహారం అందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. తొలి విడత పథకం ప్రారంభమైన బడులకు నిధుల మంజూరులో ఇన్నాళ్లూ జాప్యమైంది. దీంతో పాఠశాలల వంట నిర్వాహకులు కొంత ఇబ్బందులు పడ్డారు. తాజాగా రాష్ట్ర పాఠశాలల విద్యా శాఖ సంచాలకురాలు శ్రీదేవసేన ఆదేశాలతో అక్టోబరు, నవంబరు నెలల నిధులు మంజూరయ్యాయి. ఇదే సమయంలో మిగిలిన అన్ని పాఠశాలలకూ పథకాన్ని వర్తింపజేయాలని ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 32 పాఠశాలల్లో 3,322 మంది విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. ఒక్కో విద్యార్థికి విద్యాశాఖ రోజుకు రూ.10.50 చొప్పున ఖర్చు చేస్తోంది. పథకం ప్రారంభమైన నాటి నుంచి గత రెణ్నెల్లకు చెందిన రూ.11.72 లక్షల బకాయిలను తాజాగా మంజూరు చేసింది. దీంతోపాటు మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గౌరవ వేతనం రూ.2 వేలు అందించేలా ఆ శాఖ డైరెక్టర్ ఆదేశాలు జారీచేశారు. అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పథకం అమలు చేయాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపాల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. 'అల్పాహారం పథకం పెండింగ్ బిల్లులను రాష్ట్ర విద్యా శాఖ విడుదల చేయడంతో ఎంతో ఊరట కలిగింది. పాఠశాలల్లో పథకాన్ని మెనూ ప్రకారం పకడ్బందీగా అమలు జరపాలి. క్షేత్రస్థాయిలో ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్ఎంలు పర్యవేక్షణ చేయాలి.'

# మూణ్నెల్లలో భద్రాచలం రెండో వంతెన పూర్తి: తుమ్మల

భద్రాచలం: భద్రాచలం వద్ద గోదావరిపై రెండో వంతెన నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ఫిబ్రవరి కల్లా అందుబాటులోకి తేవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగ్వేరరావు ఆదేశించారు. వంతెన పనులను ఆయన తనిఖీ చేశారు. 2015లో కేంద్ర మంత్రి గడ్కరీ కలిసి తాను శంకుస్థాపన చేసిన వంతెన పనులు అసంపూర్తిగా మిగలడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరువైపులా అప్రోచ్ రోడ్డు పనులు సైతం పూర్తిచేయాలని ఆదేశించారు. వంతెనకు రూ.90 కోట్లు మంజూరైనట్లు మంత్రి చెప్పారు. రూ.65 కోట్లు విడుదలయ్యాయన్నారు. రూ.58 కోట్ల మేర పనులు పూర్తవగా, మరో రూ.7 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు. అనంతరం ఐటీసీ వసతిగృహంలో జిల్లా అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. జాతీయ రహదారుల విభాగం ప్రాంతీయ మేనేజరు కుష్వాల్‌తో ఫోనులో మాట్లాడి రెండో వంతెన పనులను పూర్తి చేయించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల విలేకర్లతో మాట్లాడుతూ 2002లో కేంద్ర మంత్రి బీసీ ఖండూరితో మాట్లాడి ఇబ్రహీంపట్నం నుంచి భద్రాచలం వరకు 165 కి.మీ. రహదారి నిర్మాణాన్ని ప్రకటించినట్లు తెలిపారు. భద్రాచలం అభివృద్ధికి ఏటా రూ.2.50 కోట్ల ఐటీసీ సీఎస్సార్ నిధులు అందేలా చూడాలని



అధికారులను ఆదేశించారు. ఐదు విలీన పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. గోదావరి కరకట్ట విస్తరణపై దృష్టిసారించామని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తన ఆశయమని తెలిపారు. సమావేశాలలో కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ వినీత్, తోటకూర రవిశంకర్, అదనపు కలెక్టర్ రాంబాబు, ఎన్‌హెచ్ ఈఈ యుగంధర్, డీఈ శైలజ, ర.భ శాఖ ఈఈ వెంకటేశ్వర్లు, నీటిపారుదల ఈఈ రాంప్రసాద్, ఆర్డీఓ మంగీలాల్ పాల్గొన్నారు.

# లెదర్ పార్కుపై ఆశలు సజీవం




మధిర: రెండు దశాబ్దాల నిరీక్షణకు మోక్షం కలగనుంది. చర్మకారులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం తలపెట్టిన మధిర 'లెదర్ పార్కు' నిర్మాణంపై ఇప్పుడు ఆశలు చిగురిస్తున్నాయి. అప్పటికే స్థలం కేటాయించగా.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రాజెక్టు అంశం మరుగున పడిపోయింది. స్థానిక ఎమ్మెల్యే భట్టి ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో పాటు కీలకమైన ఆర్థికశాఖ బాధ్యతలు కూడా చూస్తుండటంతో పార్కు ఏర్పాటుపై మళ్లీ ఆశలు రేకెత్తాయి. మధిర పురపాలకం మడుపల్లి–తాళ్లూరు మార్గంలో సర్వే నం.701లోని 28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పార్కు కోసం 2002లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం కేటాయించింది. సర్వే అనంతరం 2003లో లిడ్‌క్యాప్‌కు స్థలం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీఅయ్యాయి. అప్పటి జిల్లా కలెక్టర్ అరవింద్‌కుమార్ ఆదేశాలతో సంఘం సభ్యులు వాటా ధనంగా రూ.15 లక్షలు బ్యాంకు ఖాతాలో జమచేశారు. జిల్లా పరిశ్రమల శాఖలో 'అంబేడ్కర్ లెదర్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్' పేరుతో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. పార్కు కల సాకారమైతే మండలంలోని చిలుకూరు, మధిర, మడుపల్లి, దెందుకూరు, రాయపట్నం, మాటూరు, ఇల్లూరు, సిరిపురం, నిధానపురం, ఆత్కూరు, నాగవరప్పాడు, మల్లారం, మర్లపాడు, దిదుగుపాడు తదితర గ్రామాలకు చెందిన 133 మంది చర్మకారులకు ప్రత్యక్ష లబ్ధి చేకూరే అవకాశం ఉంది. కానీ రాష్ట్ర విభజన, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత పరిస్థితులు మారిపోయాయి. లెదర్‌పార్కు నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలం నిరుపయోగంగా మారింది. ఇది తెలంగాణ, ఏపీ సరిహద్దుకు సమీపంలో ఉంటుంది. భూముల విలువలు ఏటేటా పెరుగుతున్నాయి. అక్రమార్కుల కన్ను లెదర్‌పార్కు స్థలంపై పడింది. కబ్జాదారులు కొంత ఆక్రమిం చుకున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పార్కు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సొసైటీ సభ్యులు కోరుతున్నారు. మధిర లెదర్‌పార్కు నిర్మాణానికి కొత్త ప్రభుత్వం సుముఖంగా ఉంది. నిర్మాణం పూర్తిచేయిం చి చర్మకారులకు శిక్షణతో కూడిన ఆర్థిక భరోసా కల్పిస్తాం. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ప్రాజెక్టు పనుల కదలికపై దృష్టిసారించారు.

# ఆయిల్‌పాం రైతులకు కానుక

అశ్వారావుపేట: ఆయిల్ పాం సాగుకు రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రసిద్ధిగాంచింది. ఈ రంగానికి మరింత ఊతం కల్పించేలా ప్రభుత్వం తాజాగా మరో నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అయిదు ప్రాంతాల్లో పామాయిల్ పరిశ్రమల నిర్మాణానికి సంబంధించిన దస్త్రంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన తొలి సంతకాన్ని చేయడం విశేషం. దీంతో నూతన పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన చర్యలు మరింత వేగం పుంజుకోనున్నాయి. కొత్త ఏడాదికి ముందే ఉమ్మడి జిల్లా ఆయిల్‌పాం రైతులకు ఇదో కానుకగా చెప్పవచ్చు. రాష్ట్రంలో నిర్మించనున్న పరిశ్రమల్లో అయిదింట రెండింటిని ఉమ్మడి ఖమ్మంలోనే నెలకొల్పుతుండటం విశేషం. వీటిల్లో ఒకటి అశ్వారావుపేట, మరొకటి ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కల్లూరిగూడెంలో ఏర్పాటు కానుంది. వీటికి సంబంధించి స్థలసేకరణ, ఇతర ప్రారంభ దశ పనులు ఇప్పటికే మొదలైన విషయం తెలిసిందే. ప్రస్తుతం రాష్ట్రంలో 1.3 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పాం తోటలున్నాయి. 2024, మార్చి నాటికి మరో 20 వేల ఎకరాల్లో అదనంగా విస్తీర్ణం సాగులోకి రానుంది. ఈ నేపథ్యంలో పంట దిగుబడులను దృష్టిలో ఉంచుకుని కొత్త ప్రభుత్వం పామాయిల్ పరిశ్రమల నిర్మాణంపై వెంటనే దృష్టి సారించింది. రానున్న అయిదేళ్లలో పూర్తిచేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను ఆయిల్ ఫెడ్ సేకరించింది. ఆయా స్థలాల్లోనే కర్మాగారాల నిర్మాణాలు చేయాలని ఆ సంస్థ నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో రెండు పామాయిల్ పరిశ్రమలున్నాయి. అవి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. అశ్వారావుపేటలో గంటకు 30 టన్నులు, అప్పారావుపేటలో 90 టన్నుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నారు.



వీటికి అదనంగా అశ్వారావుపేటలో 60, కల్లూరిగూడెంలో 30 టన్నులతో కొత్త కర్మాగారాలు నిర్మించనున్నారు. ఇప్పటికే ఉత్పత్తి కొనసాగిస్తున్న 120 టన్నుల సామర్థ్యం గల కర్మాగారాలకు తోడు అదనంగా మరో 90 టన్నుల సామర్థ్యంతో కర్మాగారాలు 2026 నాటికి పూర్తిగా అందుబాటులోకి తేనుండటం ఆయిల్‌పాం రైతులకు ఊరటనిచ్చే విషయం. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉమ్మడి జిల్లాకు చెందిన తుమ్మల నాగేశ్వరరావు బాధ్యతలు చేపట్టడంతో ఆయిల్ ఫెడ్‌కు మరిన్ని జవసత్వాలు సమకూరినట్లయింది. గతంలో ఆయన దమ్మపేట మండలం అప్పారావుపేటలో అధునాతన పరిశ్రమ నిర్మాణానికి చొరవచూపిన విషయం తెలిసిందే. ఇప్పుడు మంత్రిగా రావడంతో కొత్త పరిశ్రమల నిర్మాణానికి మరో ముందడుగు పడింది.

# కొంపముంచుతున్న అత్యాశ

కొత్తగూడెం, సత్తుపల్లి, న్యూస్‌టుడే : కాయ్ రాజా కాయ్ అంటూ ఒకప్పుడు సందుల్లో, తిరునాళ్లల్లో కనిపించిన పందేలు ఇప్పుడు ఆన్‌లైన్ వేదికగా పెచ్చరిల్లుతున్నాయి. యూట్యూబ్ ఛానళ్లు, వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో జూదం ఆడేవారు క్షణాల్లో పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. ఆపై అప్పులు చేస్తున్నారు. వాటిని తీర్చలేక ఉన్న ఆస్తులు అమ్ముకోజూస్తున్నారు. అవేవీ లేనివారు చావే శరణ్యం అనుకుంటున్నారు. మరికొందరు మానసిక ఆందోళనతో కుటుంబాలను ఛిద్రం చేసుకుంటున్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన ఓ గన్‌మెన్ ఆన్‌లైన్ బెట్టింగ్‌కు చేసిన అప్పులు తీర్చేదారిలేక, భార్యాపిల్లలను అంతమొందించి తానూ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సంచలనం రేపింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ పలువురు యువత, ఉద్యోగులు ఆన్‌లైన్ బెట్టింగ్(గ్యాంబ్లింగ్)లకు అలవాటు పడి ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. ఇదే కారణంతో కొద్దినెలల క్రితం సత్తుపల్లి నియోజకవర్గంలో ఓ పచ్చని సంసారం ఆగమైంది. కొందరు యువత భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జూదం ఏదైనా ఆ ఊబిలోంచి బయటపడటమే ఉత్తమమని పోలీసులు, మానసిక నిపుణులు సూచిస్తున్నారు. సత్తుపల్లికి చెందిన ఓ వ్యక్తి అమెరికాలో ఉద్యోగం చేసి బాగా సంపాదించారు. భార్యా పిల్లలతో పచ్చని జీవితాన్ని సాగించారు. ఈ క్రమంలో సులభమైన పద్ధతిలో మరింత డబ్బు సంపాదించాలనే ఆశ కలిగింది. బెట్టింగు మాయలో పడి చివరకు నష్టాలపాలయ్యాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తిరిగి సత్తుపల్లికి వచ్చేశారు. అప్పటికే తీవ్ర మనస్తాపంతో ఉన్న ఆ ఇల్లాలు.. తన ఇద్దరు పిల్లలతో సహా చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పెనుబల్లి మండలంలో ఓ గ్రామానికి చెందిన వ్యక్తి ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్, క్రికెట్ బెట్టింగుల్లో పెట్టుబడులు పెట్టి దాదాపు రూ.2.50 కోట్లు నష్టపోయాడు. పీకల్లోతు అప్పుల్లోంచి బయటపడటం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు మండలాల్లో ఎంతోమంది యాప్ ద్వారా పందేలు కాసి తీవ్రంగా నష్టపోయినట్లు సమాచారం. బెట్టింగ్.. ప్రస్తుతం పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా 18 నుంచి




40 ఏళ్ల లోపు వారిని ఆకర్షిస్తున్న పదం ఇది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే కోరికతో.. స్నేహితుల ద్వారా, ఆన్‌లైన్ ప్రకటనల ప్రలోభాలతో ఈ ఉచ్చులోకి దిగుతున్నారు. జూదం నిర్వాహకులు మొన్నటి ప్రపంచ కప్ క్రికెట్ పోటీలు, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనూ పందేలకు వేదికగా మలుచుకోవడం గమనార్హం. 'ఏ అభ్యర్థి గెలుస్తాడు? ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది?' అంటూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జోరుగా బెట్టింగులు కాసినట్లు సమాచారం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచన ఉన్నవారికి ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌ను సైబర్ నేరగాళ్లు ఎర వేస్తున్నారు.

తొలుత కొంత లాభం ఆశజూపి, ఆ తర్వాత అందినకాడికి దోచేస్తున్నారు. ధనిక, పేద, మధ్యతరగతి, చిరువ్యాపారులు, ఉద్యోగులు, యువత అనే తేడా లేకుండా ఎవరో ఒకరు తరచూ మోసపోతున్నవారే. బాధితుల్లో అత్యధికులు స్మార్ట్‌ఫోన్లపై గంటల కొద్దీ సమయం

గడుపుతున్న వారే ఉంటున్నారు. తొలుత కొంత నష్టపోతున్న వారు సులువుగా అప్పు దొరుకుతుండటంతో ఆన్‌లైన్ రుణ యాప్‌లను ఆశ్రయిస్తున్నారు. ఇలా తప్పుమీద తప్పు చేస్తున్నారు. అప్పుల బాధ భరించలేక ఆస్తులు అమ్ముకున్న వారు, ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన వారు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ పలువురు ఉన్నారు.

# అరకొర పత్తి.. నిబంధనల కత్తి



ఖమ్మం :ప్రస్తుతం జిల్లాలో పత్తి దిగుబడులు ఆశాజనకంగా లేవు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, ప్రతికూల వాతావరణంతో పైర్లు దెబ్బతిన్నాయి. సరైన దిగుబడి లేక రైతులు దిగాలు చెందుతున్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, భారత పత్తి సంస్థ (సీసీఐ) జిన్నింగు మిల్లుల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలకు అంతంత మాత్రంగానే నిల్వలు వస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ సారి ధరలు కూడా తక్కువగా ఉన్నాయి. దీంతో అరకొరగా తెచ్చిన పత్తిని రైతులు అందినకాడికి విక్రయిస్తున్నారు. జిల్లాలో ఖమ్మం, మధిర, నేలకొం డపల్లి, కల్లూరు, వైరా, ఏన్కూరు, సత్తుపల్లి, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్లున్నాయి. వీటిలో కేవలం ఖమ్మం, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్లలో పత్తి కొనుగోళ్లు నిర్వహిస్తుండగా, ఇతర మార్కెట్ల పరిధిలో సీసీఐ కేంద్రాల్లో చేస్తున్నారు. సత్తుపల్లి మార్కెట్ పరిధిలో పత్తి సాగు లేకపోవటం అక్కడ విక్రయాలు జరగలేదు. జిల్లాలోని పది జిన్నింగు మిల్లుల్లో సీసీఐ కేంద్రాలుండగా.. ఎనిమిది చోట్ల కొనుగోళ్లు చేపట్టారు. సీసీఐ పెట్టిన నిబంధనల కారణంగా ఎక్కువ మంది రైతులు ఆ సంస్థ కేంద్రాల్లో పత్తి అమ్ముకోలేకపోతున్నారు. తేమ శాతం పేరుతో కొనుగోళ్లకు నిరాకరించటంతో బయట ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేటులో క్వింటా పత్తి రూ.6,000 నుంచి రూ.6,600 వరకు మాత్రమే ధర పలుకుతోంది. చేస్తున్నారు. అన్ని నాణ్యత ప్రమాణాలు సరిగా ఉంటే సీసీఐలో రూ.6,800 నుంచి రూ.7,000 వరకు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రకటించిన కనీస మద్దతు ధర రూ.7,050 అధిక శాతం రైతులు పొందలేకపోతున్నారు.

# రద్దీ పెరిగే.. నిఘా నిద్దరోయే..!

సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రారంభించినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల సంఖ్య విపరీతంగా పెరిగింది. సొంత వాహనాల్లో వెళ్లే వారూ బస్సుల్లోనే వెళ్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గతంలో 48 శాతం ఉన్న ప్రయాణికుల సంఖ్య నేడు 70కి చేరింది. అతివలు పోటీపడి బస్సులు ఎక్కే క్రమంలో దొంగలు చేతివాటం ప్రదర్శించే అవకాశం ఉంది. అందుకే బస్టాండుల్లో మెరుగైన భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. ఉమ్మడి జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, నల్గొండ, కోదాడ, సూర్యాపేట, యాదగిరిగుట్ట ఆర్టీసీ బస్టాండ్లలో నిత్యం ప్రయాణికుల తాకిడి ఉంటుంది. వీటిల్లో సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా ఆర్టీసీ అధికారులకు ఏమాత్రం సంబంధం లేదు. సీసీ ఫుటేజీలు కావాలంటే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సిందే. ఇటీవల నల్గొండ నుంచి సూర్యాపేటకు వచ్చిన ఓ వ్యక్తి బస్టాండులో తన పర్సు పోగొట్టుకున్నారు. వెంటనే గుర్తించిన ఆయన సీసీ ఫుటేజీ చూద్దామని ఆర్టీసీ సిబ్బందిని అడగ్గా పోలీస్‌స్టేషన్‌కి వెళ్లాలని సూచించారు. తన పర్సులో ఏటీఎం, డ్రైవింగ్ లైసెన్స్, పాన్, ఆధార్, క్రెడిట్ కార్డులు, నగదు రూ.5వేలు ఉన్నాయని ఆయన చెప్పినా ప్రయోజనం లేకుండా పోయింది. ఠాణాకు వెళ్లే సమయం లేక నిరాశగా ఇంటిదారి పట్టారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తరచూ ఇలా ఇబ్బందులు పడుతున్నారు. సీసీ ఫుటేజీ పరిశీలన బస్టాండ్‌లోనే చూడాలని కోరుతున్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, మరోవైపు గుంటూరు, భద్రాచలం ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు



అల్పాహారం, ఆహారం, మల, మూత్రవిసర్జనకు సూర్యాపేట హైటెక్ బస్టాండులో ఆగుతారు. బస్సు ఎక్కేదిగే క్రమంలో చోరీలు జరిగే ఆస్కారం ఉంది. కానీ, ఇక్కడ సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. కోదాడ ఆర్టీసీ బస్టాండులోనూ ఇదే పరిస్థితి. మిర్యాలగూడలో 16 నిఘా కెమెరాలను దాతల సాయంతో ఏర్పాటుచేశారు. కానీ, సగానికి పైగా పనిచేయడం లేదు. వీటిల్లో ప్రయాణికులు ఏవైనా వస్తువులు పోగొట్టుకుంటే పసిగట్టడం కష్టంగా మారింది. పలు సందర్భాల్లో ప్రయాణికులు స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా సీసీ కెమెరాలను బాగుచేయడం లేదు. చర్యలు తీసుకుంటాం. ఆర్టీసీ డిపోల్లోని సీసీ కెమెరాల నిర్వహణ పోలీస్ శాఖ పరిధిలో ఉంది. పోలీసు అధికారులను సమన్వయం చేసుకొని పనిచేయని కెమెరాలను పునరుద్ధరిస్తాం. ఆర్టీసీ బస్టాండ్లలో చోరీ జరిగినట్లు ఏవైనా ఫిర్యాదులొస్తే పోలీస్‌స్టేషన్‌కి పంపుతున్నాం. బస్టాండ్లలో రద్దీ పెరిగిన నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి.

# అధికారుల నిర్లక్ష్యం-పేరుకుపోతున్న చెత్తా చెదారం

యాదగిరిగుట్ట :యాదగిరిగుట్ట పట్టణాన్ని చెత్తరహితంగా తీర్చిదిద్దేందుకు పురపాలిక యంత్రాంగం ప్రయత్నాలు చేస్తున్నా.. పజల్లో చైతన్యం లేక చెత్తాచెదారం ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తోంది. మురుగు కాల్వలు, ఖాళీ ప్రదేశాలను చెత్తతో నింపేస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా స్వచ్ఛతకు ప్రాధాన్యమిస్తూ చెత్తను బహిరంగంగా వేయకూడదని ప్రచారం చేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా కుప్పలుగా వేస్తున్నారు. అధికారులు అటుగా చూడకపోవడం కూడా హద్దు అదుపు లేకుండా పోతోంది. చర్యలేవి.. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు ప్రతి ఇంటికి రెండు బుట్టలు అందజేసినా కొందరు మాత్రమే పాటిస్తున్నారు. ప్లాస్టిక్ సంచుల వాడకం నిషేధించినా, పర్యవేక్షణ లోపాలతో వాడకం యథావిధిగా సాగుతోంది. మురుగుకాల్వల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్, చెత్త వ్యర్థాలు వేయడంతో నీళ్లలో నానిన చెత్తతో దుర్వాసన వ్యాపిస్తోంది. మురుగు ప్రవహించకుండా అడ్డుకట్టగా మారి దోమలు, ఈగలకు, పందులకు ఆవాసాలుగా మారుతున్నాయి.

వాటి ద్వారా వ్యాపించే వ్యాధులతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గతంలో చెత్త ఎక్కడపడితే పడేసేవారిపై రూ.500 జరిమానా విధిస్తామని



పురపాలిక హెచ్చరించినా ఆచరణకు అమలు కాలేదు. యాదాద్రి దేవస్థానం తగ్గట్టుగా పట్టణాభివృద్ధి కాకపోవడం స్థానికులను ఆవేదనకు గురిచేస్తోంది. ఇంతవరకు డంపింగ్ యార్డ్ లేకపోవడం విచారకరం. ఇలాంటి తరుణంలో చెత్తపై ప్రజల్లో చైతన్యం వచ్చే వరకు పరిస్థితి ఇలాగే ఉండే అవకాశం ఉంది. చెత్తపై పురపాలిక చిత్తశుద్ధి చాటి, కఠిన నిబంధనలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అవసరం తీరాక.. అరకొర పనులు

## చెరువును తలపిస్తున్న పాఠశాల ప్రాంగణం



నిడదవోలు:సీఎం జగన్ వస్తున్నారని బహిరంగ సభ నిర్వహణకు అనువుగా యుద్ధ ప్రాతిపదికన ఓ ఆట స్థలాన్ని సిద్ధం చేశారు.దాన్ని అలా వదిలేస్తే బాగానే ఉండేది. కానీ సమతలం చేసేందుకు అక్కడి షట్రును తొలగించి జగనన్న కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి తరలించాలని అధికారులు ప్రతిపాదించారు. అందుకు నిధులు మంజూరు చేసి సగం వరకు తొలగింపు పనులు చేపట్టారు. కొంత తొలగించి మిగిలిన ప్రాంతాన్ని అలా వదిలేశారు.ఇప్పుడా ప్రాంతంలో నీరు చేరి చెరువును తలపిస్తోంది. కాపునేస్తం లబ్ధిదారుల ఖాతాలకు నిధులు విడుదల చేసేందుకు ఈ ఏడాది సెప్టెంబరు 16న జగన్ నిడదవోలు వచ్చిన విషయం విదితమే. అప్పుడు అధికారులు సీఎం బహిరంగసభకు స్థానిక సెయింట్ ఆంబ్రోస్ పాఠశాల ఆటస్థల ఆవరణను ఎంపిక చేశారు. అదే సమయంలో వర్షాలు పడటంతో పొడిగా ఉండేందుకు అక్కడ క్వారీ వ్యర్థాల(రబ్బీస్)తో పరిచారు.సీఎం వాహనశ్రేణి వెళ్లేందుకు వీలుగా క్వారీ రబ్బీస్ సహా వెట్‌మిక్స్‌తో రహదారి నిర్మించారు. అనంతరం అక్కడ అదంతా తొలగించి పట్టణంలోని తీరుగూడెం, వైఎస్సార్‌నగర్ జగనన్న కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి తరలించి, చదును చేయాలని అధికారులు ప్రతిపాదించారు. అదే నెల 30న జరిగిన పురపాలక సంఘ సాధారణ సమావేశంలో రూ.5 లక్షలు ఇందుకు కేటాయిస్తూ తీర్మానం చేశారు. సెయింట్ ఆంబ్రోస్ పాఠశాల నుంచి జగనన్న కాలనీలకు తరలించేందుకు ఎగుమతి, దిగుమతులు, రవాణా, ఇంధనం, డ్రైవర్ ఛార్జీలతో కలిపి రూ.4.25 లక్షలు, కాలనీల్లో జేసీబీతో చదును చేయడానికి రూ.45వేలు,దిగుమతి చేసిన షట్రు, వ్యర్థాలను దొర్లించేందుకు రూ.30 వేలు మంజూరు చేశారు. అనంతరం ఆటస్థలం నుంచి తరలింపు పనులు కొంతమేర చేశారు. ఆ పనులు ప్రస్తుతం నిలిపివేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు షట్రు తొలగించిన ప్రాంతంలో నీరు చేరి చెరువును తలపిస్తోంది. ఈ సమస్యను మున్సినల్ కమిషనర్ కేవీ పద్మావతి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా పనులు ప్రారంభించామని, జేసీబీ మరో పనికి వెళ్లడం వల్ల ప్రస్తుతం ఆగాయని, తొలగింపు పనులను తక్షణమే చేపడతామని వివరణ ఇచ్చారు.

## నేతల ప్రసంగం.. వెనుదిరిగిన జనం



కర్నూలు : పెట్రోలు బంకు కూడలిలో సభావేదిక ఏర్పాటుచేశారు. భారీ ఎత్తున జనసమీకరణ చేసి వేదిక ముందు అర కిలోమీటరు మేర కుర్చీలు వేశారు. ర్యాలీ ఆలస్యంగా ప్రారంభించడం... ఇది ఇరుకు సందుల గుండా సాగడంతో సభాస్థలి దగ్గరికి చేరే సమయానికి జాప్యం జరిగింది. ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ మాట్లాడిన తర్వాత చాలామంది వెళ్లిపోయారు. మంత్రులు ఆదిమూలపు సురేశ్, గుమ్మనూరు జయరాం, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు ప్రసంగించే సమయానికే సభలో కుర్చీలన్నీ ఖాళీ అయ్యాయి. వెళ్లిపోతున్న వారిని కూర్చోవాలంటూ వైకాపా నాయకులు సైగలు చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. వేదిక నుంచి అర కి.మీ. వరకు కుర్చీలు వేసి స్క్రీన్లు పెట్టినా ఉపయోగం లేకుండా పోయింది. మేయర్ బి.వై.రామయ్య ఓ పిట్టకథ చెప్పగా సభకు హాజరైనవారితోపాటు వేదిక మీదున్నవారు సైతం స్పందించలేదు. చిన్నపిల్లలు జెండాలు మోస్తూ ర్యాలీలో పాల్గొనడం గమనార్హం. సభ పూర్తికాకుండానే కుర్చీలను ఆటోల్లోకి ఎక్కించేశారు. అంతకుముందు జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.మోహన్‌రెడ్డి వర్గాలకు చెందినవారు హల్‌చల్ చేశారు. ఇరుకు సందులో సభ ఏర్పాటుచేయడం.. దుకాణాలు బలవంతంగా మూసివేయించడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌ను మళ్లించడంతో సమస్యలు ఎదురవయ్యాయి. పాతబస్తీలు ఇరుకు సందులు కావడంతో వాహనాలు ముందుకు వెళ్లలేని పరిస్థితి. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సర్కిల్ వద్ద సామాజిక సాధికార యాత్ర బస్సు పైభాగంలో మంత్రి గుమ్మనూరు జయరాం, ఎంపీ సంజీవ్‌కుమార్, మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎంపీ బుట్టా రేణుక తదితరులు ఉన్న సమయంలో బస్సు కొంచెం ఒరిగింది. దీంతో పైనున్న కొందరు కిందికి దిగారు. పాతబస్తీలో వందల సంఖ్యలో దుకాణాలుండే ప్రాంతంలో సభ ఏర్పాటు చేశారు. ఫలితంగా వాపారులు దుకాణాలు మూసేయాల్సి వచ్చింది.

## సహకారానికి రుణభారం

కర్నూలు:పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేని సమయంలో కొన్ని నెలలపాటు పంట దిగుబడులు నిల్వ చేసుకునేందుకు... ఎరువులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల నిల్వకుగాను రైతు భరోసా కేంద్రాల వారీగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గోదాముల నిర్మాణం చేపడుతోంది. నష్టాల్లో ఉన్న సహకార సంఘాలు ఈ గోదాములను నిర్వహించడం ద్వారా ఏటా అద్దెల రూపంలో రూ.లక్షలు వస్తాయని.. వచ్చే అద్దెలతో రుణాలు చెల్లించడంతోపాటు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని చెబుతోంది. మరోవైపు నిర్మాణాలు పూర్తయిన గోదాములను స్వాధీనం చేసుకునేందుకు సహకార సంఘాలు వెనకడుగు వేస్తున్నాయి. అద్దెలు



పెద్దగా రావని.. రుణ చెల్లింపులు చేయలేమని.. గోదాములను స్వాధీనం చేసుకుంటే అప్పుల్లో కూరుకుపోతాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 227 బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గోదాముల నిర్మాణాలను గతేడాది మార్చి నెలలో వర్చువల్ పద్ధతిలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఇందులో కర్నూలు జిల్లాలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాములు 84, వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాములు 11 ఉన్నాయి. నంద్యాల జిల్లాలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినవి 64 గోదాములు, వెయ్యి టన్నుల సామర్థ్యం కలిగినవి 68 గోదాములు ఉన్నాయి. ఈ ఏడాది సెప్టెంబరుకు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగం ఆదేశాలు ఇచ్చింది. నిర్మాణాలు పూర్తయిన గోదాములను స్వాధీనం చేసుకునేందుకు ప్రాథమిక సహకార సంఘాలు వెనుకడుగు వేస్తున్నాయి. పీఏసీఎస్‌లు రూ.42 లక్షలను తొమ్మిదేళ్లలోపు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఉంది. ఏడాదికి అసలు రూ.4.66 లక్షలు, వడ్డీ రూ.1.26 లక్షలను ప్రాథమిక సహకార సంఘాలు ఏటా చెల్లించాల్సి ఉంది. నష్టాల్లో ఉన్న సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని ప్రభుత్వం చెబుతుండగా.. అద్దెలు రాకపోతే ప్రాథమిక సహకార సంఘాలు పూర్తిగా నష్టాల్లోకి కూరుకుపోయే ప్రమాదముందని సహకార సంఘాల సీఈవోలు ఆందోళన చెందుతున్నారు. అద్దెలతో ఏటా లాభాలు కాదు కదా... అద్దెలు రాకపోతే రుణ చెల్లింపులు చేయలేమని.. సొసైటీలు అప్పులపాలవ్వాల్సిన పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు.

## పడవ ప్రయాణం.. ప్రాణాలతో చెలగాటం

నందికొట్కూరు: ఉమ్మడి కర్నూలు, తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజల మధ్య బంధుత్వం అధికంగా ఉంది. ఇక్కడి వారు అక్కడ, అక్కడి వారు ఇక్కడ వివాహాలు చేసుకున్నారు. ఈ కారణంగా నిత్యం వందలాది మంది ప్రజలు అటు, ఇటు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సు ప్రయాణం ఇరు ప్రాంతాలకు దూరం కావడంతో కృష్ణానదిలో బోటు ప్రయాణాన్ని ఎంచుకుంటున్నారు.

ఇదే అదనుగా కొందరు నిబంధనలకు విరుద్ధంగా బోట్లు నిర్వహిస్తున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండానే ప్రయాణికులను తరలిస్తున్నారు. నదిలో ప్రయాణంపై నిషేధం ఉన్నాసరే.. అనుమతులు ఉన్నాయని చెబుతూ.. పరిమితికి మించి ప్రయాణికులతో పాటు వాహనాలను తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

# నలుచెరగులా నిరసన స్వరం



రాజమహేంద్రవరం: 'సమస్యలపై ప్రభుత్వానికి చెప్పి చెప్పి విసిగిపోయాం. ఇక ఆందోళన బాట తప్ప మరో మార్గం లేద'ంటూ వివిధ పక్షాలు నిరసనలు చేపడుతున్నాయి. తమ న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని గళమెత్తుతున్నారు. పోలీసులు ఆంక్షలు విధిస్తున్నా వెరవకుండా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా అంతటా అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, సమగ్ర శిక్షా సిబ్బంది నిరసన తెలియజేస్తుండగా ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకులు, అగ్రిగోల్డ్ బాధితులు కూడా ఆందోళనలు చేపట్టారు. ధర్నాలు నిర్వహించి కలెక్టరేట్ల వద్ద హోరెత్తించారు. 20 నుంచి సమ్మెకు వెళ్లే యోచనలో సమగ్ర శిక్షా సిబ్బంది ఉన్నారు. మరో వైపు ప్రభుత్వం తెచ్చిన కొత్త భూహక్కు చట్టాన్ని న్యాయవాదులు తప్పుబట్టారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె ఉద్ధృత రూపం దాలుస్తోంది. రాజమహేంద్రవరంలో సుమారు 1000 మంది సిబ్బంది హైటెక్‌బస్టాండ్ వద్ద నుంచి ప్రదర్శన ప్రారంభించి కంబాలచెరువు, దేవీచౌక్, గోకవరం బస్టాండ్, నగరపాలక సంస్థ కార్యాలయం మీదుగా సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. అక్కడ ధర్నా నిర్వహించారు. సంఘ ప్రతినిధులు ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కనీస వేతనం చెల్లించమంటే వైకాపా సర్కారు పట్టించుకోవడంలేదన్నారు. నీ కాకినాడ ఆర్డీవో కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున అంగన్‌వాడీ సిబ్బంది చేరుకుని నినదించారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ఆందోళనకు సంఘీభావం తెలిపారు. కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంతో పాటు వివిధ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. పి.గన్నవరంలో ర్యాలీ చేసి కంచాలపై గరిటెలతో మోతమోగించారు. జిల్లా వ్యాప్తంగా 3,363 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెలో ఉన్నారు. ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో కేంద్రాలు తెరిపించినా లబ్ధిదారులు మాత్రం హాజరుకాలేదు. తమ పిల్లలను పంపించేందుకు అంగీకరించలేదు. రాజమహేంద్రవరం, కాకినాడ, అమలాపురం కలెక్టరేట్ వద్దకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్షేత్రసహాయకులు వందల సంఖ్యలో చేరుకుని నిరసన తెలిపారు. అమలాపురంలో నల్లవంతెన నుంచి ర్యాలీ చేపట్టారు. స్పందనలో వినతిపత్రం అందజేశారు. 380 మంది పాల్గొన్నారు.

## సరకుల పంపిణీలోనూ కోత

# ధరల పెరుతగుదలతో మరింత భారం



రాజమహేంద్రవరం: నోరు తీపి చేసుకుందామనుకుంటే ధరల మంటతో మింగుడు పడడం లేదు. పిల్లలకు పిండి వంటలు తినిపించేందుకు నిత్యావసరాల ధరలు అందుబాటులో లేవు. సర్కారు రేషన్‌లో ఇచ్చే సరకులు సక్రమంగా అందటం లేదు. కరవుకు తోడు తుపాను దెబ్బకి వ్యవసాయాధారిత పనులు లేక సామాన్యులను ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. వీరికి ఊరటనిచ్చేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పండగలు భారమవుతున్నాయి.ప్రధాన పండగలకు ప్రత్యేక కోటాలో నిత్యావసరాల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం నాలుగేళ్లుగా స్వస్తి పలికింది. ప్రతి నెలా పంపిణీ చేసే సాధారణ రేషన్ సరకుల్లోనే కోత విధిస్తుండడంతో నిరుపేదలు అసంతృప్తిగా ఉంటున్నారు. క్రిస్మస్, సంక్రాతి తదితర పండగలకు గత తెదేపా సర్కారు చంద్రన్న కానుకలను అందించింది. ఆరు రకాల సరకుల కిట్టు ఉచితంగా పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. అందులో గోధుమ పిండి కిలో, కంది పప్పు అరకిలో, శెనగ పప్పు అరకిలో, బెల్లం అరకిలో, వంట నూనె అర లీటరు, నెయ్యి 100 గ్రాములు వంతున ఉన్నాయి. ఇప్పుడు అటువంటి ఊసే లేదు. ఏటా పండగలకు పేదలు ప్రభుత్వం వైపు ఆశగా ఎదురు చూస్తున్నా నిరాశే ఎదురవుతోంది. కరవుతో పనులు లభించక పేదల ఆదాయం తగ్గిపోయింది. మిగ్‌జాం తుపాను ప్రభావంతో పంటలు దెబ్బతిని రైతులు ఆర్థిక నష్టాల్లో మునిగారు. దీనికి తోడు నిత్యావసరాల ధరలు బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరిగాయి. రెక్కలు తొడిగిన ధరలను తట్టుకునేలా తమ సంపాదనకు పొంతన లేదని కూలీలు వాపోతున్నారు. అప్పు చేసి పండగ చేసుకోవాలంటే భారమవుతోందని ఆవేదన చెందుతున్నారు. శనగ నూనె లీటరు రూ.165, కంది పప్పు కిలో రూ.160, శెనగ పప్పు కిలో రూ. 80, బెల్లం కిలో రూ.55, పంచదార కిలో రూ.45, గోధుమ పిండి కిలో రూ.60 వంతున ధర పలుకుతోంది. పెరిగిన ధరలతో పిండి వంటలు కూడా చేయలేకపోతున్నామని మహిళలు వాపోతున్నారు. కనీసం పండగల సమయంలోనైన ప్రభుత్వం ప్రత్యేక కోటా ఇస్తే కొంత ఊరట ఉంటుందని ఆశిస్తున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే నిత్యావసర సరకుల్లోనూ కోత విధిస్తోంది. బియ్యం మినహా మిగతావి సక్రమంగా పంపిణీ చేయడం లేదు. అరకిలో కంది పప్పు రూ.67, అరకిలో పంచదార రూ.17, గోధుమ పిండి కిలో రూ.15 వంతున అప్పుడప్పుడు మాత్రమే ఇస్తున్నారు. ఒక్కోసారి బియ్యంతోనే సరిపెడుతున్నారు. మిగతా సరకులు ఎప్పుడు వస్తాయో లేదోనన్న విషయం కూడా తెలియడం లేదని, డీలర్లు ఇచ్చిన సరకులు పంపిణీ చేయడమే తమపని అని ఎండీయూ ఆపరేటర్లు కార్డుదారులకు చెబుతున్నారు. జిల్లాకు కేటాయించిన నిత్యావసరాలను పరిశీలిస్తే ఈ నెలలో 400 మెట్రిక్ టన్నుల కంది పప్పు, 150 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి, 75 మెట్రిక్ టన్నుల పంచదార కొరత ఏర్పడింది. గిడ్డంగులు, డీలర్ల వద్ద ఉన్న అరకొర నిల్వలను కార్డుదారులకు సర్దుబాటు చేశారు. మారుమూల ప్రాంతాల్లో బియ్యం ఒక్కటే ఇచ్చారు.

# ఆందోళనలతో దద్దరిల్లిన కలెక్టరేట్



కర్నూలు :తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని.. ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని అంగన్‌వాడీ కార్యకర్తలు హెచ్చరించారు. నగరంలోని ఎస్టీబీసీ కళాశాల నుంచి కర్నూలు నగరపాలక కార్యాలయం వరకు సోమవారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం నగరపాలక కార్యాలయం వద్ద ధర్నా చేశారు. సీఐటీయూ శ్రామిక మహిళా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల, అంగన్‌వాడీ సంఘం రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహ రిస్తోందని.. అంగన్‌వాడీలపై బెదరింపు చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం సైతం అంగన్‌వాడీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయాలకు అప్పగించకూడదని డిమాండ్ చేశారు. నాయకులు నరసింహులు, మహమ్మద్ రఫీ, సుధాకరప్ప, బాల దుర్గమ్మ, రుక్మిణీ, సునంద, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు. తమకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరీబాయి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. పని ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకురాళు శాంతకుమారి, దస్తగిరమ్మ, నాగార్జునమ్మ, సుబేదా, అనిత, రమీజాబీ, కాంతమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ వంతెనపై గండాలు!



అద్దంకి,: అద్దంకి శివారులోని గుండ్లకమ్మ వంతెన దాటాలంటే వాహన చోదకులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని వాహనం నడపాల్సి వస్తోంది.వంతెనపై కొద్దిరోజుల క్రితం జరిగిన ప్రమాదంలో వంతెన దిమ్మెలు విరిగిపోయాయి. అధికారులు వాటికి మరమ్మతులు చేయించలేదు. దీంతో రాత్రి వేళ పొరబాటున వాహనాలు ఆ వైపు వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కనీసం ప్రమాదకరమైన ప్రదేశం అనే సూచిక బోర్డు గానీ, విరిగిన దిమ్మెలు కనిపించేలా రాత్రి వేళలో రేడియం స్టిక్కర్లు అంటించాలనే ఆలోచన గానీ అధికారుల్లో లేదు. వీటికి తోడు విరిగిన దిమ్మెల సమీపంలోనే రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రమాదాలకు మరింత ఆస్కారం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన మరమ్మతులు చేయించాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మట్టి అక్రమరవాణా- పట్టింపులేని అధికారులు



కర్నూలు: పూడూరులో భూములన్నీ ఎర్రమన్నుతో కూడుకున్నవి.. ఆ మట్టికి ధర భారీగా పలుకుతుండటం తో 'అధికార' పార్టీ నేతల కన్ను పడింది. రాత్రింబవళ్లు అక్రమంగా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు. జేసీబీలతో తవ్వి టిప్పర్లతో తరలిస్తున్నారు. నిత్యం లక్షలాది రూపాయల విలువైన మట్టి అక్రమంగా తరలిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కర్నూలు మండలం పూడూరు కర్నూలు, నంద్యాల జిల్లాల సరిహద్దులో ఉంది.

ఇక్కడున్న గుట్టల్లో ఎర్రమట్టి ఎక్కువగా దొరుకుతుంది. దీన్ని రహదారుల నిర్మాణం, స్థిరాస్తి వెంచర్లలో వినియోగిస్తారు. దీంతో కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాలకు చెందిన అధికార పార్టీ నేతల కనుసన్నల్లో దందా కొనసాగు తోంది. పూడూరు గ్రామం తెలంగాణ సరిహద్దుకు 2 కి.మీ దూరంలో ఉంటుంది. ఆలంపేట మీదుగా తెలంగాణ రాష్ట్రంలోకి అలంపూర్‌కు తరలిస్తున్నారు. నిత్యం 30 వరకు టిప్పర్లలో మట్టి తరలి వెళ్తోంది. ఒక్కో టిప్పర్ మట్టిని రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయిస్తున్నారు. ఒక్కో టిప్పర్‌లో 60 టన్నుల నుంచి 80 టన్నుల వరకు మట్టిని తరలిస్తున్నారు. దీంతో రహదారులు ఛిద్రం అవుతు న్నాయి. పూడూరు సమీపంలో ఏ రహదారిని చూసినా లారీచక్రాల గుర్తులే కనిపిస్తున్నాయి.

## తుంగలోకి రూ.కోటి నిధులు



కర్నూలు: కర్నూలు నగరంలోని ఒకటో పట్టణ ప్రాంతంలో రాఘవేంద్రస్వామి ఆలయం వద్ద 2020 నవంబరులో తుంగభద్ర పుష్కరాల సమయంలో సుమారు రూ.కోటి వరకు నిధులు వెచ్చించి జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ నిర్మించారు. ప్రస్తుతం అభివృద్ధి పనుల పేరుతో పుష్కర ఘాట్‌పై మట్టి పోసి రహదారి నిర్మిస్తున్నారు. ఫలితంగా ఘాట్ పూర్తిగా కనుమరుగైంది. ఘాట్‌కు కూతవేటు దూరంలోనే ఎమ్మెల్యే ఇల్లు ఉండటం గమనార్హం. ప్రస్తుతం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పనులు చేస్తున్నారు..అభివృద్ధి పనుల నిధులు వృథా చేయడంపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## రవాణా ముసుగులో అక్రమం

డోన్ : ఖనిజాలు వెలికి తీసేందుకుగాను ముందుగా గనుల శాఖ నుంచి అనుమతులు తీసుకుని రాయల్టీ చెల్లించాలి. ఆ తర్వాత ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాల్సి ఉంది. గ్రానైట్ తదితర వాటిని తవ్వి కటింగ్ చేసే సమయంలో వ్యర్థాలు మిగులుతాయి. ఇవి పనికిరా వన్న ఉద్దేశంతో పడేస్తుంటారు. వీటినే అక్రమార్కులు ఆదాయ వనరుగా మార్చుకున్నారు. వృథాగా పడి ఉన్న నాపరాయి, రంగురాళ్లు, తెల్లసుద్ద రాళ్లను అక్రమార్కులు ప్రతిరోజూ 30 నుంచి 40 ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ప్రభుత్వానికి రాయల్టీ రూపేణా రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నారు. నిత్యం వాహనాల్లో తరలిస్తున్నా అడిగేవారే కరవయ్యారు.బేతంచెర్ల, బనగానపల్లి తదితర మండలాల్లో నాపరాయి, తెల్లరాతి గనులు, హెచ్.కొట్టాలలో రంగురాళ్ల లభిస్తుంటాయి. నాపరాయి, పాలిష్ బండలకు సంబంధించి పెద్దఎత్తున భూములను పలువురు లీజుకు తీసుకున్నారు.



# దిగ్గజ బౌలర్లను వెనక్కి నెట్టి.. టెస్టుల్లో
## భారత స్పిన్ ద్వయం ఘనత

ఇంటర్నెట్ డెస్క్: టీమ్ఇండియా స్పిన్ ద్వయం రవిచంద్రన్ అశ్విన్ – రవీంద్ర జడేజా అరుదైన ఘనత సాధించారు. భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన జోడీగా వీరు అవతరించారు.

అనిల్ కుంబ్లే – హర్భజన్ సింగ్ జోడీని అధిగమించారు. ఇంగ్లాండ్‌తో (%×చీణ జం జుచీ+%) తొలి టెస్టులో అశ్విన్, జడేజా చెరో మూడేసి వికెట్లు తీశారు. దీంతో టెస్టుల్లో వీరిద్దరూ కలిసి 506 వికెట్లు తీసినట్లైంది. కేవలం 50 టెస్టుల్లోనే ఈ ఫీట్‌ను సాధించడం విశేషం. ఈ మ్యాచ్‌కు ముందువరకు అనిల్ కుంబ్లే – భజ్జీ 501 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నారు. హర్భజన్–జహీర్ జోడీ 474 వికెట్లు, ఉమేశ్ యాదవ్ – అశ్విన్ కలిసి 431 వికెట్లు తీశారు.

అంతర్జాతీయంగా వారే..

అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు మాత్రం ఇంగ్లాండ్‌కు చెందిన జేమ్స్ అండర్సన్–స్టువర్ట్ బ్రాడ్. వీరిద్దరూ కలిసి 139 మ్యాచుల్లో 1,039 వికెట్లు పడగొట్టారు. బ్రాడ్ ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు



పలకగా.. అండర్సన్ మాత్రం కొనసాగుతున్నాడు. అయితే, భారత్‌తో హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో అండర్సన్‌కు తుది జట్టులో స్థానం దక్కలేదు. ఆస్ట్రేలియా దిగ్గజాలు షేన్ వార్న్– గ్లెన్ మెక్‌గ్రాత్ 104 మ్యాచుల్లో 1,001 వికెట్లు తీశారు.

# విజృంభించిన భారత స్పిన్నర్లు..

హైదరాబాద్: అయిదు టెస్టుల సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టులో భారత్‌తో ఇంగ్లాండ్ తలపడుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్.. తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌటైంది. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై భారత స్పిన్నర్లు విజృంభించారు. ఎనిమిది వికెట్లు వారికే దక్కాయి. పర్యాటక జట్టు బ్యాటర్లలో కెప్టెన్ బెన్ స్టోక్స్ (70బీ 88 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) ఒక్కడే అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. జానీ బెయిర్‌స్టో (37), బెన్ డకెట్ (35), జో రూట్ (29) చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. అరంగేట్రం ఆటగాడు టామ్ హార్ట్‌లీ 24 బంతుల్లో 23 పరుగులు చేశాడు. తొలి సెషన్‌లో మూడు వికెట్లు కోల్పోయి 108 పరుగులు చేసిన ఇంగ్లాండ్.. రెండో సెషన్‌లో మరింత తడబడింది. లంచ్ బ్రేక్ అనంతరం ఐదు వికెట్లు నష్టపోయి 107 పరుగులు రాబట్టింది. 215/8 స్కోరుతో చివరి సెషన్‌ను ఆరంభించిన



ఇంగ్లాండ్.. మరో 31 పరుగులు జోడించి చివరి రెండు వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో అశ్విన్ 3, జడేజా 3, అక్షర్ పటేల్ 2, జస్‌ప్రీత్ బుమ్రా 2 వికెట్ పడగొట్టారు.

# చరిత్ర సృష్టించిన అశూ- జడ్డూ.. ఆల్‌టైమ్ రికార్డు బద్దలు

ఇంగ్లండ్‌తో మ్యాచ్ సందర్భంగా టీమిండియా స్పిన్ ద్వయం రవిచంద్రన్ అశ్విన్– రవీంద్ర జడేజా సరికొత్త చరిత్ర సృష్టించారు.

టెస్టుల్లో అత్యధిక వికెట్లు కూల్చిన భారత బౌలింగ్ జోడీగా ఘనత సాధించారు. ఈ క్రమంలో టీమిండియా స్పిన్ దిగ్గజ జంట అనిల్ కుంబ్లే– హర్భజన్ సింగ్ పేరిట ఉన్న రికార్డు బద్దలు కొట్టారు. కాగా భారత జట్టు స్వదేశంలో ఇంగ్లండ్‌లో ఐదు మ్యాచ్‌ల సిరీస్ ఆడుతున్న విషయం తెలిసిందే.

246 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్

ఇందులో భాగంగా హైదరాబాద్ వేదికగా గురువారం మొదలైన తొలి టెస్టులో టాస్ ఓడిన టీమిండియా తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌ను 246 పరుగులకు ఆలౌట్ చేసింది. భారత బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ మూడు, రవీంద్ర జడేజా మూడు, అక్షర్ పటేల్ రెండు, జస్‌ప్రీత్ బుమ్రా రెండు వికెట్లు తీశారు. ఈ నేపథ్యంలో తొలి రోజు ఆటలో అశూ– జడ్డూ మొదటి రోజు ఆటలో మొత్తం కలిపి ఆరు వికెట్లు తీశారు. దీంతో ఇప్పటి వరకు టెస్టుల్లో ఇద్దరూ కలిపి 505 వికెట్లు సంయుక్తంగా తమ ఖాతాలో వేసుకున్నారు.

కుంబ్లే– భజ్జీ రికార్డు బద్దలు

తద్వారా టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలింగ్ జోడీగా నిలిచారు. అంతకు ముందు ఈ రికార్డు కుంబ్లే– హర్భజన్ (501) పేరిట ఉండేది. ఇక ఈ జాబితాలో హర్భజన్ సింగ్– జహీర్ ఖాన్ జోడీ(474), ఉమేశ్ యాదవ్– అశ్విన్ జంట(431) నాలుగో స్థానంలో



ఉంది. ఇదిలా ఉంటే.. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో ఓపెనర్లు జాక్ క్రాలే(20), బెన్ డకెట్(35), మార్క్‌వుడ్(11) వికెట్లను అశూ పడగొట్టగా.. ఒలీ పోప్(1), జో రూట్(29), టామ్ హార్ట్లే వికెట్లను జడ్డూ తన ఖాతాలో వేసుకున్నాడు.

తుదిజట్లు:

టీమిండియా రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, శ్రీకర్ భరత్, అక్షర్ పటేల్, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా,మహ్మద్ సిరాజ్.

ఇంగ్లండ్

జాక్ క్రాలే, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, జానీ బెయిర్ స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), రెహాన్ అహ్మద్, టామ్ టామ్ హార్ట్లే, మార్క్ వుడ్, జాక్ లీచ్.

# గ్రౌండ్‌లోకి దూసుకెళ్లిన అభిమాని..
## రోహిత్ శర్మ కాళ్ళు మొక్కి!

హైదరాబాద్ వేదికగా తొలి టెస్టులో భారత్–ఇంగ్లండ్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్ తొలి రోజు ఆట సందర్భంగా ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ అభిమాని సెక్యూరిటీ సిబ్బంది కళ్లుగప్పి మైదానంలోకి దూసుకెళ్లాడు.

గ్రౌండ్‌లోకి వచ్చిన సదురు అభిమాని టీమిండియా సారథి రోహిత్ శర్మ కాళ్ళు మొక్కాడు. హిట్ మ్యాన్ వద్దు వారిస్తున్నప్పటికీ అభిమాని మాత్రం వినిపించుకోలేదు. అయితే వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అతడిని మైదానం నుంచి బయటకు తీసుకు వెళ్లారు. కాగా గతంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయి.

ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 246 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ బ్యాటర్లలో బెన్ స్టోక్స్ 70 పరుగులతో కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా, అశ్విన్



తలా 3 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా.. అక్షర్ పటేల్, బుమ్రా చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

# తొలి ఇన్నింగ్ లో 246 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్..!

హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో భారత్–ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ జట్టు 246 పరుగులకు ఆలౌట్ అయింది. జడేజా, అశ్విన్ చెరో మూడు వికెట్లు తీశారు. అక్షర్, బుమ్రాలకు 2 వికెట్లు తీశారు. లంచ్ బ్రేకు కి ముందు 3 వికెట్లు, లంచ్ బ్రేక్ తరువాత 2, మొత్తానికి తొలిరోజే ఇంగ్లండ్ ఆలౌట్ అయింది. బెన్ స్టోక్స్ అత్యధిక స్కోర్ 70 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ జట్టు స్కోరు ని పరిశీలించి నట్టయితే.. 64.3 ఓవర్లలో 246 పరుగులకే ఆలౌట్ అయింది. ఓపెనర్లు క్రాలే, డకెట్ 20, 35 పరుగులు చేశారు. పోప్ 1, రూట్ 29, బెయిర్ స్టో 37, బెన్ స్టోక్స్ 70, ఫోక్స్ 4, అహ్మద్ 13, హార్ట్ లే



23, వుడ్ 11, లీచ్ 0 పరుగులు చేశారు. హైదరాబాద్ బౌలర్ సిరాజ్ కి ఉప్పల్ స్టేడియంలో ఒక్క వికెట్ కూడా పడకపోవడం గమనార్హం.

## స్పిన్ ఉచ్చులో ఇంగ్లండ్..
# స్టోక్స్ పోరాడినా ఆలౌట్ తప్పలే

ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లండ్ 246 పరుగులకే ఆలౌటయ్యింది. భారత స్పిన్నర్లు విజృంభించడంతో స్టోక్స్ సేన మొదటి రోజే మూడో సెషన్‌లో కుప్పకూలింది.

కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన బెన్ స్టోక్స్(70)ను బుమ్రా బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో జడేజా మూడు, అశ్విన్, అక్షర్ పటేల్, బుమ్రా రెండేసి వికెట్లు పడగొట్టారు.

రెండేండ్లుగా బాజ్ బాల్ ఆటతో ప్రత్యర్థులను వణికిస్తున్న ఇంగ్లండ్ బ్యాటర్లు భారత గడ్డపై తేలిపోయారు. లంచ్ తర్వాత తడబడిన ఇంగ్లండ్ జట్టు టీ సమయానికి 215 స్కోర్ చేసింది. భారత స్పిన్ త్రయం రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ విజృంభణతో.. ఒకదశలో రెండొందల లోపే ఆలౌట్ అవుతుందనుకున్న జట్టును అతడు మార్క్ వుడ్(7 నాటౌట్), టామ్ హార్ట్లే(23)తో కలిసి విలువైన భాగస్వామ్యాలు నెలకొల్పాడు. దాంతో, టీ టైమ్‌కి ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 215 పరుగులు కొట్టింది.

సొంతగడ్డపై బాజ్ బాల్ ఆటతో యాషెస్ సిరీస్ సమం చేసుకున్న ఇంగ్లండ్ జట్టు భారత గడ్డపై తేలిపోయింది. తొలి సెషన్‌లోనే ఓపెనర్లు జాక్ క్రాలే(18), బెన్ డకెట్(35)లతో పాటు ఓలీ పోప్(1)లు ఔట్ కావడంతో.. ఇంగ్లండ్‌ను జానీ బెయిర్‌స్టో(37), జో రూట్(29)




ఆదుకున్నారు. కానీ, లంచ్ తర్వాత అక్షర్ పటేల్ డేంజరస్ బెయిర్‌స్టోను బౌల్డ్ చేశాడు. ఆ కాసేపటికే జడ్డూ బౌలింగ్‌లో రూట్ తనకు అచ్చొచ్చిన స్వీప్ షాట్ ఆడి బుమ్రాకు క్యాచ్ ఇచ్చాడు. దాంతో, 137 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయిన సమయంలో యంగ్‌స్టర్ టామ్ హార్ట్లే(23) ధనాధన్ ఆడి స్టోక్స్‌పై ఒత్తిడిని తగ్గించాడు. హార్ట్లే ఔటయ్యాక గేర్ మార్చిన స్టోక్స్ హాఫ్ సెంచరీతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. అయితే.. మరో ఎండ్‌లో సహకారం లభించకపోవడంతో ఇంగ్లండ్ 246 రన్స్‌కే పరిమితమైంది.

# డోప్ పరీక్షలో దొరికిన క్రికెటర్లపై కొరడా..
## నిషేధం విధించిన జింబాబ్వే బోర్డు

జింబాబ్వే క్రికెట్ బోర్డు ఇద్దరు ఆటగాళ్లపై నిషేధం విధించింది. డోప్ పరీక్షలో పట్టుబడిన ఆల్‌రౌండర్లు వెస్లీ మధేవెరె, బ్రాండన్ మవుతాలపై నాలుగు నెలల నిషేధం విధిస్తూ ప్రకటన విడుదల చేసింది.

అంతేకాదు వీళ్ల మూడు నెలల జీతంలో సగం కోత వేయనున్నట్టు తెలిపింది. జనవరి నుంచి అమలులోకి వస్తుందని బోర్డు వెల్లడించింది. డోప్ పరీక్షలో దొరికిపోయిన మరో ఆటగాడు కెవిన్ కసుంజా ను ఇప్పటికే అన్ని క్రికెట్ కార్యకలాపాల నుంచి తప్పించారు. అతడు త్వరలోనే క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకానున్నాడు. ఆ తర్వాతే అతడిపై నిషేధం విధించే అవకాశం ఉంది.

'ప్రస్తుతం వెస్లీ, మవుతా లు రిహాబిలిటేషన్‌లో ఉన్నారు. అక్కడ ఈ ఇద్దరినీ జింబాబ్వే క్రికెట్ వైద్య సిబ్బంది పర్యవేక్షించనున్నారు. అక్కడ ఈ ఇద్దరు క్రికెటర్లు కఠినమైన శిక్షణ తీసుకుంటారు. ఇప్పటికే వీళు ఆ నిషేధిత డ్రగ్‌ను వాడడం మానేశారు. అందకని వాళ్లపై కొన్ని నెలలు మాత్రమే నిషేధం విధించాం' అని జింబాబ్వే క్రికెట్ ఓ ప్రకటనలో



తెలిపింది. వెస్లీ జింబాబ్వే తరఫున అన్ని ఫార్మాట్లలో కలిపి 98 మ్యాచ్‌లు ఆడాడు. ఈ ఆల్‌రౌండర్ స్వదేశంలో డిసెంబర్ 10న ఐర్లాండ్‌తో చివరి టీ20 ఆడాడు. ఇక యంగ్‌స్టర్ మవుతా మాత్రం 26 వన్డే మ్యాచుల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడంతే. యువ బ్యాటర్ కెవిన్ విషయానికొస్తే ఏడు టెస్టులు ఆడాడు.

# భారత స్పిన్నర్ల జోరుతో బాజ్‌బాల్ కుదేలు



తొలి టెస్టులో ఇంగ్లండ్ జట్టు బాజ్ బాల్ ఆటతో అదరగొట్టలేక చతికిలపడింది. లంచ్ తర్వాత స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.

భారత స్పిన్ త్రయం రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లు చెలరేగడంతో 137 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఆలౌట్ ప్రమాదంలో పడిన జట్టును కెప్టెన్ బెన్ స్టోక్స్(9) ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాడు. యువ స్పిన్నర్ రెహాన్ అహ్మద్(2)తో కలిసి ఏడో వికెట్‌కు 5 పరుగులు జోడించాడు.

లంచ్ వరకు మూడు వికెట్లతో 108 పరుగులతో పటిష్టంగా కనిపించిన ఇంగ్లండ్‌ను అక్షర్ పటేల్ దెబ్బ తీశాడు. డేంజరస్ జానీ బెయిర్‌స్టో(37)ను సూపర్ డెలివరీతో బౌల్డ్ చేశాడు. ఆ కాసేపటికే జడేజా బౌలింగ్‌లో జో రూట్(29) స్వీప్ షాట్ ఆడి వికెట్ సమర్పించుకున్నాడు. అనంతరం కుర్రాడు బెన్ ఫోక్స్(4)ను అక్షర్ వెనక్కి పంపాడు. దాంతో, ఇంగ్లండ్ ఆలౌట్ అంచున నిలిచింది.

లంచ్ సమయానికి 108 పరుగులు చేసింది. జో రూట్(18) క్రీజులో ఉన్నారు. అశ్విన్, జడ్డూ దెబ్బకు 60 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన జట్టును వీళ్లిద్దరూ ఆదుకున్నారు. ఆచితూచి ఆడుతూ నాలుగో వికెట్‌కు 77 బంతుల్లో 48 రన్స్ జోడించారు. తొలి సెషన్‌లో దూకుడుగా ఆడిన ఓపెనర్లు జాక్ క్రాలే(18), బెన్ డకెట్(35), ఓలీ పోప్(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు.

# సెంచరీలతో విరుచుకుపడిన పడిక్కల్, సర్ఫరాజ్ ఖాన్

అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా–ఏ ఆటగాళ్లు దేవ్‌దత్ పడిక్కల్ (105), సర్ఫరాజ్ ఖాన్ (100 నాటౌట్) సెంచరీలతో కదంతొక్కారు. నిన్న (జనవరి 24) ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ లయన్స్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసింది. భారత బౌలర్ల ధాటికి లయన్స్ తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకే కుప్పకూలింది. పేసర్ ఆకాశ్‌దీప్ సింగ్ 4 వికెట్లతో లయన్స్ పతనాన్ని శాశించగా.. వాషింగ్టన్ సుందర్,



యశ్ దయాల్ చెరో 2 వికెట్లు, అర్షదీప్ సింగ్, సౌరభ్ కుమార్ తలో వికెట్ పడగొట్టారు. లయన్స్ ఇన్నింగ్స్‌లో ఒలివర్ ప్రైస్ (48), బ్రైడన్ కార్స్ (31), టామ్ లేవ్స్ (15), జెన్నింగ్స్ (11) మత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్–ఏ జట్టు రెండో రోజు రెండో సెషన్ సమయానికి (73 ఓవర్లు) 4 వికెట్ల నష్టానికి 313 పరుగులు చేసింది. పడిక్కల్ 118 బంతుల్లోనే 17 ఫోర్ల సాయంతో శతకాన్ని పూర్తి చేయగా.. ఆతర్వాత సర్ఫరాజ్ ఖాన్ 89 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో శతక్కొట్టి ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తున్నాడు. భారత ఇన్నింగ్స్‌లో కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ (58) అర్ధసెంచరీతో రాణించగా.. తిలక్ వర్మ (6), రింకూ సింగ్ (0) నిరాశపరిచారు. సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ (35) క్రీజ్‌లో ఉన్నాడు.

# ఉప్పల్‌లో సచిన్ రికార్డు బద్ధలు

ప్రపంచంలోని ఫాబ్ 4లో ఒకడైన ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ టెస్టుల్లో మరో రికార్డు నెలకొల్పాడు. ఈసారి భారత దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును రూట్ బ్రేక్ చేశాడు.

భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగుల వీరుడిగా బ్యాటర్‌గా అవతరించాడు. ఉప్పల్ టెస్టుకు ముందు సచిన్ 2,535 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో అక్షర్ పటేల్ బౌలింగ్‌లో బౌండరీ కొట్టిన రూట్.. మాస్టర్ బ్లాస్టర్‌ను దాటేశాడు. ప్రస్తుతం అతడు 2,555 పరుగులతో టాప్‌లో కొనసాగుతున్నాడు. 60 బంతుల్లో 29 రన్స్ చేసిన రూట్‌ను జడేజా ఔట్ చేశాడు.



భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో రూట్ 9 సెంచరీలతో టాప్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌పై 51,73 సగటుతో 7 సెంచరీలు బాదిన సచిన్ 2,535 రన్స్‌తో రెండో స్థానంలో నిలిచాడు. భారత లెజెండ్ సునీల్ గవాస్కర్ నాలుగు సెంచరీలతో 2,483 పరుగులతో మూడో స్థానంలో ఉండగా.. ఇంగ్లండ్ మాజీ సారథి అలెస్టర్ కుక్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. భారత్‌పై మెరుగైన రికార్డు ఉన్న కుక్ 47.66 సగటుతో 2,431 రన్స్ కొట్టాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**